జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 267 | హైదరాబాద్, జులై 17 శనివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## ఇక నుండి విద్యార్థులు ఉన్న చోటే టీచర్లు

### కీలక నిర్ణయం తీసుకున్న విద్యాశాఖ



హైదరాబాద్, జులై 16, ప్రజాపాలన ప్రతినిధి:టీచర్ పోస్టుల భర్తీ విషయంలో తెలంగాణ పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులున్న పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులనే భర్తీ చేయాలని నిర్ణయించింది. విద్యార్థులు లేని పాఠశాలల్లో ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయకూడదని నిర్ణయించింది. ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలను సిద్ధం చేసినట్టు సమాచారం. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం అంగీకరిస్తే, ప్రస్తుతమున్న ఖాళీల్లో సుమారు 2 వేల టీచర్ పోస్టులు భర్తీకి నోచుకునే అవకాశం లేదు. విద్యార్థులు లేని స్కూల్స్ లో టీచర్ల భర్తీ ద్వారా ప్రయోజనం లేదని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే విద్యార్థులు లేని స్కూళ్లలోని ఖాళీ పోస్టులను, విద్యార్థుల సంఖ్య ఉన్న పాఠశాలల్లోని ఖాళీ పోస్టులను వేర్వేరుగా గుర్తించి ప్రతిపాదనలను పంపాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. దీనికి అనుగుణంగా పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రతిపాదనలను సిద్ధం చేశారు. దీని ప్రకారం విద్యార్థుల్లేని పాఠశాల ల్లో 2వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్టు గుర్తించారు. ఇవన్నీ ఎక్కువగా ప్రైమరీ స్థాయిలోనే ఉన్నట్టు తేలింది. ఖాళీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. రాష్ట్రంలో 12 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్టు నిర్ధారణకు వచ్చారు. సాధారణంగా ఒక్కో టీచరుకు ప్రాథమిక పాఠశాల స్థాయిలో 20 మంది, హైస్కూలు స్థాయిలో 50 మంది విద్యార్థులుండాలి. అలా లేకుంటే వాటిని మూసేసి సమీప స్కూళ్లకు అనుసంధానిస్తారు. అలాగే జీరో అడ్మిషన్ల స్కూళ్ల సంఖ్యా పెరుగుతోంది.

## సాధారణ రైళ్లను పునరుద్ధరించిన దక్షిణ మధ్య రైల్వే



సికింద్రాబాద్ : దాదాపు 16 నెలల తర్వాత సాధారణ రైళ్లు పట్టాలు ఎక్కనున్నాయి. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే 82 రైళ్లను పునరుద్ధరించింది. వీటిలో 16 రైళ్లు ఎక్స్‌ప్రెస్ కాగా 66 ప్యాసింజర్ రైళ్లు. ఈ నెల 19 నుంచి కొత్త నెంబర్లతో ప్యాసింజర్ రైళ్లు పట్టాలు ఎక్కనున్నాయి. ప్యాసింజర్ రైలులో ప్రయాణానికి స్టేషన్‌లోనే టికెట్లు ఇవ్వనున్నారు. రైళ్లలో కొవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని దక్షిణ మధ్య రైల్వే జీఎం గజానన్ మాల్యా తెలిపారు. స్టేషన్లు, రైళ్లలో కొవిడ్ ప్రొటోకాల్ కఠినంగా అమలు చేయాలన్నారు. ప్రయాణికులు మాస్కులు తప్పనిసరిగా ధరించాలని, భౌతికదూరం పాటించాలని పేర్కొన్నారు.

# రూటుమార్చిన కేసీఆర్..!



హైదరాబాద్, జులై 16, ప్రజాపాలన ప్రతినిధి:టీడీఎల్పీ మాజీ నేత ఎల్.రమణ టీఆర్ఎస్ లో చేరారు. సీఎం కేసీఆర్ అధ్యక్షతన ఎల్.రమణ గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ఎల్.రమణకు మంచి రాజకీయ భవిష్యత్ ఉంటుందని అన్నారు. రమణ ఎక్కడ ఉన్నా తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం పని చేస్తారని అన్నారు. ఎల్. రమణ చేరిక సందర్భంగా ఆసక్తికర పరిణామం పై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఇతర పార్టీల నుంచి నేతలు పార్టీలో చేరితే ఇప్పటి వరకు కేసీఆర్ ప్రెస్ మీట్లు పెట్టలేదు. కానీ తొలిసారి సీఎం కేసీఆర్ ఎల్.రమణ చేరిక సందర్భంగా ప్రెస్ మీట్ పెట్టారు. ప్రతిపక్షాలు తమ వాయిస్ ను పెంచడంతో సీఎం కేసీఆర్ నేరుగా రంగంలోకి దిగారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## మారుతున్న టీఆర్ఎస్ స్ట్రాటజీ..!

హైదరాబాద్, జులై 16, ప్రజాపాలన ప్రతినిధి:హుజూరాబాద్ ఉపఎన్నికలో సత్తా చాటడమే లక్ష్యంగా అధికార టీఆర్ఎస్ ముందుకెళుతుంది. అక్కడ మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు చెక్ పెట్టాలని టీఆర్ఎస్ చూస్తోంది. అయితే మొన్నటివరకు ఈటలపై టీఆర్ఎస్ అగ్రనాయకత్వం పెద్దగా విమర్శలు చేయలేదు. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు మాత్రమే ఈటలపై విమర్శలు చేస్తూ వచ్చారు. అలాగే హుజూరాబాద్ బరిలో ఈటలని ఓడించడానికి టీఆర్ఎస్ నేతలు రంగంలోకి దిగి పనిచేస్తున్నారు.కానీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు మాత్రం ఈటల రాజేందర్ పై దూకుడుగా మాత్రం విమర్శలు చేయలేదు. హుజూరాబాద్ పోరు విషయంలో ప్రత్యక్షంగా ఎంటర్ కాలేదు. మొదట్లో ఒకసారి హరీష్ రావు, ఈటల తనపై చేసిన కామెంట్లకు కౌంటర్ ఇచ్చి వదిలేశారు. ఇప్పుడు హుజూరాబాద్ ఉప పోరుకు సమయం దగ్గరపడటం. అటు ఈటల, బీజేపీ నేతలు కేంద్ర అగ్రనాయకత్వాన్ని హుజూరాబాద్ ప్రచారంలోకి దింపాలని చూస్తున్న క్రమంలోనే టీఆర్ఎస్ స్ట్రాటజీ మార్చి ముందుకొస్తుంది.ఇప్పటివరకు ఈటల గురించి మాట్లాడని కేటీఆర్, తాజాగా స్పందిస్తూ ఈటలపై తీవ్ర విమర్శలు చేశారు. ఈటలకు కేసీఆర్ ఎంతో చేశారని, అలాగే టీఆర్ఎస్ ద్వారా లబ్ధి పొంది, ఇప్పుడు అదే పార్టీపై ఈటల విమర్శలు చేయడం తగదని అన్నారు. మొదట నుంచి హుజూరాబాద్ టీఆర్ఎస్‌కు కంచుకోట అని, అక్కడ బీజేపీకి చెక్ పెట్టాలని టీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.కేటీఆర్ తర్వాత హరీష్ రావు ఎంట్రీ ఇచ్చి, ఈటలకు కేసీఆర్ అన్నం పెట్టి, రాజకీయంగా ఓనమాలు నేర్పించారని, కేసీఆర్ బతికి ఉండగానే ఈటల రాజేందర్ సీఎం కావాలని ప్రయత్నాలు చేశారన్నారు. రైతుబంధు దండగ అని.. కళ్యాణలక్ష్మి పథకంతో ఒరిగింది ఏమీ లేదని మాట్లాడితే ..కేసీఆర్ గుండెకు ఎంత గాయం అయ్యిందో ఈటల అర్థం చేసుకోవాలన్నారు. ఇలా వరుసపెట్టి కేటీఆర్, హరీష్‌లు ఈటలని టార్గెట్ చేసి ముందుకెళుతున్నారు. మరి రానున్న రోజుల్లో టీఆర్ఎస్, ఈటల మధ్య ఎలాంటి రచ్చ జరుగుతుందో చూడాలి.

## గాంధీనగర్‌లో హైటెక్ రైల్వే స్టేషన్, 5-స్టార్ హోటల్ ప్రారంభించిన ప్రధాని మోదీ



గాంధీనగర్, జులై 16, ప్రజాపాలన ప్రతినిధి:హైటెక్ హంగులతో గుజరాత్ రాజధానిలో నిర్మించిన రైల్వే స్టేషన్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఎయిర్‌పోర్ట్ లాంటి సౌకర్యాలు, సదుపాయాలు, హంగులతో నిర్మించిన హైటెక్ రైల్వే స్టేషన్ ఇది. గాంధీనగర్ క్యాపిటల్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు ఎయిర్‌పోర్టు లాంటి సౌకర్యాలు లభిస్తాయి. రైల్వే స్టేషన్‌తో పాటు రైల్వే స్టేషన్ పైన నిర్మించిన 5-స్టార్ హోటల్‌ను కూడా ప్రధాని మోదీ ప్రారంభించారు. గాంధీనగర్, అహ్మదాబాద్ సైన్స్ సిటీలో అభివృద్ధి చేసిన నిర్మాణాలకు సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే ప్రజలు నమ్మలేకపోయారని, అవి ఇండియాలో, అది కూడా గుజరాత్‌కు చెందినవని నమ్మట్లేదని మోదీ అన్నారు.రైల్వే స్టేషన్‌పైన 250 అడుగుల 5-స్టార్ హోటల్ ప్రధానాకర్షణ. ఇందులో 318 రూమ్స్ ఉన్నాయి. గాంధీనగర్ క్యాపిటల్ రైల్వే స్టేషన్, హోటల్ ఎదురుగా మహాత్మా మంది కన్వెన్షన్ సెంటర్, గుజరాత్ అసెంబ్లీ, దండీ కాటేజ్ కనిపిస్తాయి. గాంధీనగర్‌లో కొత్త రైల్వే స్టేషన్‌లో 5-స్టార్ హోటల్ మాత్రమే కాదు అతిపెద్ద ఎకనమిక్ జోన్ కూడా సిద్ధమైంది. గాంధీనగర్ రైల్వే అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేసింది. స్టేషన్‌లో **(మిగతా 2లో..)**

# 40 ఎకరాలమ్మితే.. 2 వేల కోట్లు

**( నగరంలో కోకాపేట భూముల తర్వాత, ఖానామెట్ భూముల ఈ-వేలం ముగిసింది. ఖానామెట్‌లోని దాదాపు 15 ఎకరాల్లో 5 ప్లాట్లకు వేలం జరిగింది. కోకాపేటలో భారీ రేటు వచ్చిందనుకుంటే.. ఖానామెట్ భూములు అంతకుమించిన ధర పలికాయి)**



హైదరాబాద్ నగరంలో కేవలం 40 ఎకరాల భూమి అమ్మితే ఏకంగా రూ.2 వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వచ్చిందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కబ్జాలకు గురయ్యే అవకాశమున్నచోటే భూములు విక్రయిస్తున్నామని సీఎం తెలిపారు. శుక్రవారంహౌకేసీఆర్హౌమీడియాతో మాట్లాడారు. భూములు అమ్మిన డబ్బులు పేదల సంక్షేమం కోసం ఖర్చు చేస్తామని వివరించారు. భూములు అమ్ముతుండడంపై కొందరు సన్నాసులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మరోవైపు నగరంలో కోకాపేట భూముల తర్వాత, ఖానామెట్ భూముల ఈ-వేలం ముగిసింది. ఖానామెట్‌లోని దాదాపు 15 ఎకరాల్లో 5 ప్లాట్లకు వేలం జరిగింది. కోకాపేటలో భారీ రేటు వచ్చిందనుకుంటే..హౌఖానామెట్హౌభూములు అంతకుమించిన ధర పలికాయి. ఊహించినదాని కంటే భారీ ఆదాయం వచ్చింది. సైబర్ టవర్స్‌కు కూత వేటు దూరంలో ఉన్న భూముల విక్రయంతో ప్రభుత్వానికి రూ.729.41 కోట్ల ఆదాయం వచ్చింది.

ఖానామెట్‌లో ఎకరం భూమి ధర అత్యధికంగా రూ.55 కోట్లు పలికింది. మంజీరా కన్‌స్ట్రక్షన్స్ రూ.160.60 కోట్లతో 2.92 ఎకరాలు.. జీవీపీఆర్ ఇంజినీర్స్ లిమిటెడ్ రూ.185.98 కోట్లతో 3.69 ఎకరాలు.. లింక్‌వెల్ టెలిసిస్టమ్స్ రూ.153.09 కోట్లతో **(మిగతా 2లో..)**

# మరోసారి దాయాదుల పోరుకు సిద్ధంకండి..




ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ అంటే చాలు ఆ ఉత్కంఠయే వేరుగ ఉంటుంది. ఇరు దేశాల ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు. గ్రౌండ్ ఆటగాళ్లు తలపడ్డారంటే చాలు అభిమానులు నరాలు తెగే ఉత్కంఠ మొదలవుతుంది. అదే టీమిండియా- పాకిస్థాన్ జట్ల మధ్య క్రికెట్ సమరం..ఓ ప్రపంచ యుద్ధంలా ఉంటుంది. అలాంటి మ్యాచ్ కోసం ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న అభిమానులకు గుడ్‌న్యూస్. టీ20 వరల్డ్‌కప్‌లో ఈ దాయాదులు ఒకే గ్రూప్‌లో ఉన్నారు. ఐసీసీ శుక్రవారం గ్రూపులను ప్రకటించింది. అక్టోబర్ 17 నుంచి నవంబర్ 14 మధ్య యూఏఈలో టీ20 వరల్డ్‌కప్ జరగనున్న విషయం తెలిసిందే. సూపర్ 12లో ఇండియా గ్రూప్ 2లో ఉన్నాయి..వరల్డ్‌కప్‌లో రెండు రౌండ్లుగా మ్యాచ్‌లు జరగనున్నాయి. తొలి రౌండ్‌లో గ్రూప్ ఎ, గ్రూప్ బిలోని 8 టీమ్స్ పాల్గొంటాయి. ఇందులో నుంచి నాలుగు టీమ్స్ ప్రధాన రౌండ్‌కు అర్హత సాధిస్తాయని ఐసీసీ వెల్లడించింది. నిజానికి ఇండియాలో జరగాల్సిన ఈ టోర్నమెంట్ కరోనా కారణంగా యూఈఏకి తరలించారు. అయితే టోర్నీ హోస్ట్‌గా ఇండియానే ఉంటుంది.

గ్రూప్ 1: వెస్టిండీస్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, గ్రూప్ ఎ విజేత, గ్రూప్ బి రన్నరప్

గ్రూప్ 2: ఇండియా, పాకిస్థాన్, న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్థాన్, గ్రూప్ ఎ రన్నరప్, గ్రూప్ బి విజేత

గ్రూప్ ఎ: శ్రీలంక, ఐర్లాండ్, నెదర్లాండ్స్, నమీబియా

గ్రూప్ బి: బంగ్లాదేశ్, స్కాట్లాండ్, పపువా న్యూగినియా, ఒమన్

Ph : 040-23233989
SNEHA MACS Ltd.
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
E-mail : info.hyd@snehamacsltd.com
Visit us : www.snehamacsltd.com
బహుజన బ్యాంకు నిర్మాణం కోసం
రండి.. కదలి రండి...!
బహుజన ఆర్థికాభివృద్ధితోనే కులరహిత సమాజం ఏర్పడుతుంది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్
బ్యాంకులు, బహుజనులకు అప్పులు సరిగా ఇవ్వట్లేదు అనేది బహిరంగ రహస్యం, స్నేహా మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటిని గత 12 సం॥ల క్రితం స్థాపించి, 30 వేల కుటుంబాలకు ఆర్థిక పరమైన సేవలను అందిస్తూ.. డిపాజిట్ హోల్డర్లకు అధిక వడ్డీలను ఇస్తుంది.
బహుజనులకు విజ్ఞప్తి
మన బ్యాంకుల్ని మనం నిర్మించుకున్నపుడే బహుజనుల ఆర్థిక అభివృద్ధ జరుగుతుంది. బహుజన బ్యాంక్ నిర్మాణ క్రమంలో మీరు స్నేహ మాక్స్‌లో సభ్యులుగా చేరి, మీకు తోచిన విధంగా డిపాజిట్ చేసి అధిక వడ్డీని పొందుతూ మీ తోటి పేద బహుజనులకు సహరించండి.
స్నేహ పెన్షన్ స్కీమ్‌లో చేరండి
సంవత్సరానికి 11% వడ్డీ చొప్పున
ఒక లక్ష డిపాజిట్ పై రూ. 11,000/- పొందండి.
నెలవారి వడ్డీ కూడా పొందే సౌకర్యం.
మీ డిపాజిట్ 7 సం.లో రెట్టింపు
బహుజన బ్యాంకు నిర్మాణంలో భాగస్వామ్యంకై
రండి... కదలిరండి...!
జై ఫూలే జై భీమ్ జై బహుజన జై భారత్
Sn. డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS - vrs
ఫౌండర్ & ఛైర్మన్
సంప్రదించండి
హైదరాబాద్ 7660027682 7842106355
పొన్నూరు 998991763
విజయవాడ 9000621111
తిరుపతి 94400 77239
విశాఖపట్నం 0891-2791205 7660027696

# కాంట్రాక్ట్ కార్మికుల గేట్ మీటింగ్లు నిర్వహించిన ఐ ఎఫ్ టి యు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం ,జులై 16,ప్రజా పాలన ,ప్రతినిధి :సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పదకొండవ వేజ్ బోర్డులో ప్రత్యేక ఏ జెండా పెట్టి చర్చించి పరిష్కరించాలి! ఐ ఎఫ్ టి యు..డిమాండ్ఐ ఎఫ్ టి యు... యస్ సి సి డబ్ల్యూ యు , రాష్ట్ర ఉపాధ్యక్షులు యన్ .సంజీవ్ . ఐ ఎఫ్ టి యు కొత్తగూడెం ఏరియ అధ్యక్షులు వి.నతీష్ లు “”మాట్లాడుత్తు సింగరేణి లో దాదాపు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నారు ఈ కార్మికులకు కేంద్ర కార్మిక శాఖ విడుదల చేసిన వేతన జీవోల ద్వారా 2,3, రూపాయల అరకొర పెరుగుదల తప్ప ఈనాడు మార్కెట్లో ఉన్న పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన పి ఆర్ సి గాని, కేంద్ర ప్రభుత్వం సవరించిన వేతనాల్లో గాని బొగ్గు గనుల్లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు ఎటువంటి వేతనాలు పెంచకుండా అన్యాయమే చేసింది గత 9,వ జె బిసిసిఐ ఒప్పందంలో కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలని అమలు చెయాలని 11,వ వేజ్ బోర్డు వచ్చినప్పటికీ అతీగతీ లేకుండా పోయింది. దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం అమలు జరిపటానికి, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లో విఫలం అయ్యారు, వాస్తవానికి 9వ,వేజ్ బోర్డు నాటినుండి ఒక టవ కేటగిరి వేతనాలు కావాలని, పర్మినెంట్ చేయాలని, లేదా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక వర్గం పోరాడుతున్నది అయినప్పటికీ సింగరేణి యాజమాన్యం ఒకే లక్ష్యం ఒకే గమ్యం ఒకే కుటుంబం అని అంటూనే సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నది. ఇప్పటివరకు సింగరేణి కాంట్రాక్టు కార్మిక వర్గం తమ పోరాడి సాధించుకున్న హక్కులు తప్ప కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదనంగా ఇచ్చింది ఏమీలేదు పైగా కరోనా కాలంలో వైద్య విభాగం లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను బానిసలుగా వాడుకుంటున్నారు తప్ప ఫ్రంట్లైన్ వారియర్స్ గా కాంట్రాక్టు కార్మికులను గుర్తించి కొరోన స్కీములు వర్తింపజేయడం లో విఫలమయ్యారు, ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు మరో పోరాటానికి .సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతుందన్ని అనారు.

11, వ వేజ్ బోర్డు చార్టర్ ఆఫ్ డిమాండ్స్ లో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు, సంక్షేమం ప్రధాన ఎజెండా పెట్టి జె బి సి సి ఐ లో జాతీయ కార్మిక సంఘాలు బొగ్గు యాజమాన్యాలతో చర్చించి పరిష్కారం చేయాలని డిమాండ్ చెశారు.

:-డిమాండ్స్

1, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 1, కేటగిరి వేతనాలు చెల్లించాలి.

2, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల అందర్నీ పర్మినెంట్ చేయాలి.

3, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి.

4, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ గ్రా ట్యుటీ వర్తింపజేయాలి.

5, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి.

6, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ కరోనా కు సంబంధించిన అన్ని స్కీములు వర్తింపజేయాలి.

7, బొగ్గు పరిశ్రమలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులందరికీ ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి.

8. కాంట్రాక్ట్ కార్మికుల %జ.వీ్రా.ఖీ%జమా ఖర్చుల స్లిప్పుల ను వెంటనే ఇవ్వాలి.

9. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరి క్వార్టర్స్ ఇవ్వాలి.

10. పెరిగిన ధరలకు అనుగుణంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి.

11.సోలార్ లో పని చెస్తున్న కార్మికులకు చట్టబద్ద హక్కులు.కనీస వెతానాలు అమలు చెయాలని డిమాండ్ చెశారు. కార్మికులు.ఏరియ నాయకులు క్రిష్ణ,నర్సింవా,రాఘ్. నాగలక్ష్మి,కరుణ,రామక్రిష్ణ.శంకర్ ,రాజు.మరియ,లక్ష్మి,పద్మ.విజమ్ ,తదితరులు పాల్గొనారు.

## మంత్రి ప్రశాంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్



జగిత్యాల, జులై 16 (ప్రజాపాలన ప్రతినిధి): హైదరాబాద్ లోని శుక్రవారం రోజున మినిస్టర్ క్వార్టర్స్ లో రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని జగిత్యాల ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ కలిశారు. ఇటీవల జగిత్యాల జిల్లాకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మెడికల్ కాలేజిని ప్రకటించిన విషయం తెలిసిందే. త్వరలో ముఖ్యమంత్రి మెడికల్ కాలేజి పనుల శంకుస్థాపనకు వచ్చే అవకాశం ఉన్నందున కాలేజి కోసం అనువైన పలు స్థలాల మ్యాప్ ను మంత్రితో కలిసి పరిశీలించగా త్వరలోనే మెడికల్ కాలేజి శంకుస్థాపనకు అనువైన స్థలం నిర్ణయిస్తామని తెలియజేశారని తెలిపారు.

## రైతులకు సలహాలు సూచనలు



బీరుపూర్, జులై 16 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్మండలంలోని తుంగూర్ మోతినగర్ పలు గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి అనూష పర్యటించి రైతులకు వానాకాలంలో మొక్కజొన్న పసుపు పత్తి వరినారు పంటల సాగులో మెళకువలు సస్యరక్షణ కలుపు తీత గురించి పలు సలహాలు సూచనలు చేశారు. వీరి వెంట వ్యవసాయ విస్తరణ అధికారులు వడ్లూరి శిరీష సందీప్ రైతులు మ్యాడ గంగరెడ్డి, జనార్దన్, రాజేందర్, చంద్రయ్య నడిమెట్ల సతీష్, శశి కుమార్, రాకేశ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు



బీరుపూర్, జులై 16 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేశారు. పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలపై కాంగ్రెస్ పార్టీ పిలునివ్వడంతో హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో వినతిపత్రం ఇవ్వడంలో భాగంగా కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేశారు. ఎంపీపీ మసర్తి రమేష్ పాత రమేష్ భలుమూరి లక్ష్మణ్ రావు ఆడెపు తిరుపతి చెరుపూరి శుభాష్ రంగు లక్ష్మణ్ ఏనుగు జోగిరెడ్డి నారపాక కమలాకర్ బదినపల్లి శంకర్ యశోద శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నాయకులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం తోనే పల్లెల అభివృద్ధి



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం , ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా నెల్లికుదుర్ మండలం బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు.పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లను ప్రజాప్రతినిధులను పంచాయతీ పాలక వర్గాన్నీ శాలువలతో సత్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడి లేని విధముగా తెలంగాణ రాష్ట్రం లో అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి రాష్ట్రన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథములో నడిపిస్తున్నారని పల్లె ప్రగతి వంటి కార్యక్రమాలతో పల్లెలను అభివృద్ధి పథములో నడిపిస్తున్నారని తెలిపారు. సర్పంచ్ యాకయ్య మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథములో నడిపిస్తున్నామని రాబోయే రోజుల్లో తమ గ్రామాన్ని జిల్లాలో నే ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

1)శంకర్ నాయక్...ఎమ్మెల్యే మహబూబాబాద్

2)యాకయ్య ...గ్రామ సర్పంచ్

## రోడ్డు ఇరువైపులా మొక్కలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ప్రజా పాలన : మహబూబాబాద్ నుండి తొర్రూరు కు గల %=ఒదీ% రోడ్డు ఆలేరు గ్రామం నుండి రామన్నగూడెం రోడ్డు వరకు ఇరుపక్కల అవెన్యూ ప్లాంటేషన్ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ పరిశీలించారు, కొంత మొక్కల పెట్టడంలో లోపం ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెట్టిన ప్రతి చెట్టు పెంచే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమేష్, స్పెషలాఫీసర్ బాలరాజు, ఎమ్మార్వో రఫీ ఉద్దీన్, ఎంపీడీవో వేణుగోపాల్, ఎంపీఓ తదితరులు పాల్గొన్నారు

## చలో రాజ్ భవన్ కు ఉప్పల్ నుంచి భారీ సంఖ్యలో తరలిన కాంగ్రెస్ శ్రేణులు



మేడిపల్లి, జూలై16 (ప్రజాపాలన ప్రతినిధి) :పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను నిరసిస్తూ ఉప్పల్ నుండి రాజ్ భవన్ కు కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్ళారు.తెలంగాణ రాష్ట్ర పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ సీనియర్ నేత పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఉప్పల్ నుంచి బయలు దేరారు.ఈ కార్యక్రమంలో బోరంపేట కృష్ణ, రఘుపతి రెడ్డి ,తెల్కల మోహన్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, సల్ల ప్రభాకర్ రెడ్డి,బోరంపేట్ జయకృష్ణ,లింగంపల్లి రామకృష్ణ,గోరిగే నగేష్,అల్వాల్ భాస్కర్, అలుగుల అనీల్ కుమార్, జనగామ రామకృష్ణ, మంద మురళీ కృష్ణ రెడ్డి,పాలడుగు లక్ష్మణ్, సందీప్, భాస్కర్,సందీప్,ప్రశాంత్ రెడ్డి, ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, సతీష్,రామ్,లక్ష్మణ్, జిత్తు రెడ్డి, కన్నమైన నరేష్ తదితరులు పాల్గొన్నారు

## 22 డివిజన్లో రేషన్ షాపును ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ ఎమ్మార్వో కు వినతి



మేడిపల్లి, జూలై16 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22వ డివిజన్లో రేషన్ షాపును ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ దొంతరబోయిన మహేశ్వరి కృపసాగర్ ముదిరాజ్ మేడిపల్లి తహసీల్దార్ ఎస్తేరు అనితకు వినతి పత్రం అందజేశారు. డివిజన్లో పేద ప్రజలు ఉన్నందు ఎడల వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రేషన్ షాపును ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు.

## మహిళ మండలి గ్రూపు సబ్యులకు తెలియకుండా ఇష్టానుసారంగా వ్యవరిస్తున్న ఏపీఎం : కౌన్సిలర్ గోపాలమ్మ




జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలో ఉన్న మహిళ మండలి గ్రూప్లకు సంబందించిన సిఎ లను గ్రూప్ సభ్యులకు తెలియకుండా వాళ్లకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని, ఇక్కడ ఏపీఎం ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నారని, వెంటనే ఎన్నుకున్న సిఎ లను తీసి కొత్తగా మళ్ళీ ఏర్పాటు చెయ్యాలని కౌన్సిలర్ గోపాలమ్మ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కౌన్సెలర్ గోపాలమ్మ మాట్లాడుతూ కలెక్టర్ కి మరియు మెప్మా పిడికి ఫిర్యాదు చెయ్యడం జరిగిందని, బొల్లారం మున్సిపల్ పరిధిలో మహిళా గ్రూపులు సుమారు మూడు వందలకు పైగా ఉన్నాయి వాటికి సంబంధించి గతంలో సిఎ లను ఎన్నుకోవడం జరిగింది,అయితే సిఎ లను ఏపీఎం భారతి ఒక రాజకీయ వర్గ నాయకునికి ఎలక్షన్లలో పూర్తిగా సహకరించి ప్రచారం చేస్తుండగా అన్ని రకాల ఆధారాలు మరియు ఫోటోలతో సహా పట్టుకోవడం జరిగింది. వీరిని ఎన్నుకున్న ఆ సమయంలో ఎ గ్రూప్ కి గాని సమాచారం ఇవ్వకుండా ఎన్నుకోవడం జరిగింది ఆమె ఆరోపించారు, రాజకీయ నాయకులకు చనువుగా ఉన్న వారిని ఎన్నుకోవడం జరిగింది, అదేవిధంగా నచ్చిన 8 మందుకి మాత్రమే రాతపూర్వక పరీక్ష పెట్టి 4కి వారే పాస్ అయినట్లు గుర్తించి ఎన్నుకోవడం జరిగిందని. 4 మంది సీఏలు మరియు ఏపీఎం భారతి కొంతమంది రాజకీయ నాయకులకు మాత్రమే సపోర్ట్ చేస్తుంది. అదేవిధంగా సిఏలు,స్ట్రీట్ వెండర్స్ లోన్ తీసుకున్న వారి దగ్గర ఒక్కొక్కరి దగ్గర నుండి 500 రూపాయలు వసూలు చేయడం జరిగుతుందని, దానికి తగిన సాక్ష్యాధారాలతో సహా కలెక్టర్ కి మరియు పిడికి ఫోన్ వాయిస్ రికార్డ్ తో సబ్మిట్ చేయడం జరిగింది, అదేవిధంగా మంగ మరియు సబిత సీఏ మీద ఇచ్చిన కంప్లైంట్ ఇంతవరకు పరిష్కారం కాలేదు కావున వెంటనే తొలగించి పూర్తిగా కొత్త వారిని ఎన్నుకొని రాజకీయ ప్రమేయం లేకుండా గ్రూపు సభ్యులకు పూర్తి సమాచారం అందించే వారిని ఎటువంటి అవకతవకలు చేయని వారిని రాత పరీక్ష పెట్టి కొత్తవారిని తీసుకోవాల్సిందిగా కోరడం జరుగుతుంది. ఈ విషయంపై వెంటనే అధికారులు స్పందించి, తగు చర్యలు తీసుకోవాలని 2వ వార్డ్ కౌన్సెలర్ వి. గోపాలమ్మ డిమాండ్ చేశారు.

## 40 ఎకరాలమ్మితే.. 2 వేల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

3.15 ఎకరాలు.. అప్టౌన్ లైఫ్ ప్రాజెక్ట్స్ రూ.137.34 కోట్లతో 3.15 ఎకరాలు కొనుక్కున్నాయి. రూ.92.40 కోట్లతో మరో 2 ఎకరాలను లింక్వెల్ టెలీసిస్టమ్స్ కొనుగోలు చేసింది.

కోకాపేటలో ఇలా..

కోకాపేటలోని 49.94 ఎకరాల భూమిని నిన్న తెలంగాణ ప్రభుత్వం విక్రయించిన సంగతి తెలిసిందే. 8 ప్లాట్లుగా విభజించి వేలం పెట్టగా.. ప్రభుత్వం ఊహకు అందని ధర పలికింది. గరిష్ఠంగా ఎకరం భూమి.. 60 కోట్ల రూపాయలు పలికింది. మొత్తం 49 ఎకరాల విక్రయం ద్వారా రూ.2 వేల కోట్ల రూపాయలకు పైగా ఆదాయం వచ్చింది.

## గాంధీనగర్లో హైటెక్ రైల్వే స్టేషన్, 5-స్టార్ హెూటల్ ప్రారంభించిన ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

7,600 చదరపు అడుగుల విస్తీర్ణం ఉంది. త్వరలో ఇందులో ఫుడ్ కోర్ట్ మల్టీప్లెక్స్ అందుబాటులోకి వస్తాయి.ఇక కొత్త రైల్వే స్టేషన్లో ఎయిర్పోర్ట్ లాంటి సౌకర్యాలు ప్రయాణికులకు లభిస్తాయి. రెండు ఎస్కలేటర్లు, మూడు లిఫ్టులు, రెండు అండర్గ్రౌండ్ సబ్వేస్ ప్లాట్ఫామ్ను కనెక్ట్ చేస్తాయి. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ర్యాంపులు, స్పెషల్ టికెట్ కౌంటర్, ప్రత్యేకమైన పార్కింగ్ స్పేస్ ఉన్నాయి. ఇక గాంధీనగర్ కొత్త రైల్వే స్టేషన్, 5-స్టార్ హెూటల్ ప్రారంభోత్సవంతో పాటు గాంధీనగర్-వారణాసి రూట్లో వీక్లీ సూపర్ఫాస్ట్ రైలు అందుబాటులోకి వచ్చింది. దీంతో పాటు ప్రధాని మోదీ సొంతూరైన వడ్నగర్కు కనెక్ట్ అయ్యే మెహ్సానా వరేతా ఎలక్ట్రిక్ లైన్ ప్రారంభించారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి



మహబూబాద్ జిల్లా దంతాలపల్లి మండలం, జులై 16, ప్రజాపాలన ప్రతినిధి:దంతాలపల్లి మండలంలోని స్థానిక బొడ్లడా స్టేజి వద్ద పల్లె ప్రగతి కార్యక్రమం లో భాగంగా వరంగల్ టు ఖమ్మం జాతీయ రహదారి పక్కన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ పాల్గొని మొక్కలు నాటారు రహదారుల వెంట నాటిన ప్రతి మొక్కను కాపాడాలని అధికారులకు తెలియజేశారు అదేవిధంగా బోదకాలు నివారణ మాత్రలను వేశారా లేదా అని ఇంటింటికి తిరిగి ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఏఎన్ఎంలు మరియు ఆశా వర్కర్లు మాత్రలు వేయలేదని ఇల్లు ఇల్లు తిరిగే క్రమంలో లో ఉన్న కుటుంబాలు చెప్పడం తో కలెక్టర్ అసహనానికి లోనై ప్రతి ఇంటికి తిరిగి బోదకాలు నివారణ మాత్రలను అందించాలని వైద్యాధికారులకు వైద్య సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో లో రైతు సమన్వయ సమితి మండల కో-ఆర్డినేటర్ మల్లారెడ్డి ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి ఎమ్మార్వో మహమ్మద్ అబిద్ అలీ పంచాయతీరాజ్ అధికారులు నర్సింగ్ నాయక్ డి ఎం హెచ్ ఓ హరీష్ రావు ఫారెస్ట్ అధికారులు సమ్మయ్య రమేష్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పెండ్యాల ల నరేష్ ఏ పి ఓ మాధవి గ్రామ సర్పంచ్ దర్శనాల సుస్మిత ఎంపీటీసీ యాకన్న ఉప సర్పంచ్ బొల్లు శిరీష ఏ ఈ ఓ శిరీష వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ కార్పోరేషన్ రుణ గ్రహీతలు ఆర్థికంగా ఎదగాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ గుళ్ళపల్లి మంజుల రమేష్



వికారాబాద్ జులై 16 ప్రజాపాలన బ్యూరో : ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణం పొంది ఆర్థికంగా ఎదిగేందుకు కృషిచేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ గుళ్ళపల్లి మంజుల రమేష్ హితవు పలికారు. శుక్రవారం మున్సిపల్ సమావేశం మందిరములో ఎస్సీ కార్పోరేషన్ రుణ గ్రహీతలను డ్రా పద్ధతిలో మున్సిపల్ కమిషనర్ బుచ్చయ్య ఆధ్వర్యములో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ కు రుణము కావాలనే దరఖాస్తు పెట్టుకున్న వారిలో నుండి 29 మంది లబ్ధిదారులను డ్రా పద్ధతిలో ఎన్నుకున్నారు. రుణం పొందేటప్పుడు ఏ అవసర నిమిత్తం దరఖాస్తు చేసుకున్నారో ఆ అవసరాన్ని తీర్చేందుకే వినియోగించుకోవాలని సూచించారు. రుణ గ్రహీతలు ఆర్థికంగా ఎదుగుతూ కుటుంబాన్ని పోషించుకోవాలని పేర్కొన్నారు. స్వయం ఉపాధి పొందుతూ ఇతరులకు మార్గదర్శనం చేయాలని తెలిపారు. వచ్చిన రుణాన్ని సద్వినియోగం చేసుకొని సమాజంలో గౌరవంగా బ్రతకాలని వివరించారు. ఒక్కొక్క లబ్ధిదారునికి 50 వేల రూపాయల చొప్పున 29 మందికి మొత్తం 14 లక్షల 50 వేల రూపాయలు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందనున్నాయని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రుణం ద్వారా లబ్ది పొంది ఉన్నత స్థాయికి వెళ్లిన కుటుంబాలు ఎన్నో ఉన్నాయని చెప్పారు. ఉన్నతమైన పథకాన్ని అందరూ కూడా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బుచ్చయ్య, డిఈ రామకిషన్, టిపిఓ శ్రీధర్ మెప్మా వెంకటేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి క్షమాపణ చెప్పాలి



మధిర ప్రజా పాలన ప్రతినిధి 16వ తేదీదీవఈ సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ మంత్రి గారు రాష్ట్రంలో చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు ఇవ్వలేమని యసంగి లో, వానకాలం పంటలో ప్రతిసారి రెండు నెలలపాటు కొనుగోలు కేంద్రం వద్ద అమాలి పని పుష్కలంగా దొరుకుతుంది అని అని నిరుద్యోగులను ఉద్దేశిస్తూ పేర్కొనడం మంత్రిగారి అహంకారానికి నిదర్శనమని దీనికి బేషరతుగా నిరుద్యోగులు అందరికీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని , నాడు తెలంగాణ రాష్ట్రం కోసం విద్యార్థి లోకం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్వరాష్ట్రం ఏర్పడితే తమ బతుకులు మారుతాయి అని కోటి ఆశలతో ఉద్యమంలో పాల్గొని , స్వ రాష్ట్రాన్ని సాధించారని కానీ నేటి స్వరాష్ట్ర తెలంగాణలో నిరుద్యోగ బతుకులు ఆగం అయ్యాయని, ఈగ నోటిఫికేషన్ అగో నోటిఫికేషన్ అంటూ వాళ్ల ఎలక్షన్ కోసం మాత్రమే నిరుద్యోగులను మభ్యపెడుతూ మోసం చేస్తూ ఉన్నారని ఇది సిగ్గుమాలిన చర్య అని మంత్రి గారు తమ పిల్లల్ని కూడా అదే హామాలి కేంద్రం వద్ద పని చేయిస్తారా? అని హామలి కేంద్రం వద్ద ఉండే కూలీలు కూడా మా తల్లిదండ్రులు అని పేర్కొనడం జరిగింది. హమాలీ పని చేస్తున్న కార్మికులను ఉద్దేశపూర్వకంగానే మంత్రి అవమాన పరిచారని హమాలీలకు కూడా మంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు త్వరలో మా నిరుద్యోగులు యొక్క సత్తా ఏంటో చూపిస్తామని త్వరలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున చదువుకున్న నిరుద్యోగ మేధావులందరికి సమీకరించి ఉపాధి కై పోరాటం చేస్తామని అన్నారు,

## నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలి

బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సంగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిరుద్యోగుల పట్ల చేసిన వాక్యాలు ఖండిస్తున్నామని కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు తెలియజేశారు. బడంగ్ పేట్ మునిసిపాల్ కార్పోషన్‌బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిరుద్యోగులు పట్ల నిర్లక్ష్యంగా మాట్లాడినందుకు దిష్టిబొమ్మను దహనం చేస్తూ, శుక్రవారం నాడు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం అధ్యక్షుడు మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిరుద్యోగుల పట్ల చేసిన ఈ వ్యాఖ్యలకు నిరసనగా వెంటనే మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులకు అందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా బీజేవైఎం కార్యవర్గ సభ్యులు ప్రశాంత్ రెడ్డి, బిజెవైఎం నాయకులు లింగ రెడ్డి, బీజేవైఎం ప్రధాన కార్యదర్శులు అనిల్ గౌడ్, అడికె రవితేజ, కార్పోరేషన్ ఉపధ్యక్షులు హరికృష్ణ రెడ్డి, అరవింద్, విజయ, మనీకాంత్ రెడ్డి, కార్యదర్శులు భారత్, కార్పోరేషన్ ఐటి సెల్ కన్వీనర్ భువనచంద్ర,కార్పోరేషన్ స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ మధు యాదవ్, కార్పోరేషన్ అన్ ఎంప్లాయ్ మేంట్ సెల్ కన్వీనర్ భరత్, కార్పొరేషన్ కార్యవర్గా సభ్యులు నవీన్, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు బట్టలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



కొడంగల్ 16 జులై ప్రజా పాలన ప్రతినిధి : వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపల్ కార్మికులకు ముఖ్యఅతిథిగాఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పాల్గొని బట్టలు,దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశముక్,మున్సిపల్ చెర్మర్ ఆర్.జగదీశ్వర్ రెడ్డి,వైస్ చైర్ పర్సన్ ఉషారాజేందర్,కమిషనర్ నాగరాజు,టీఆర్ఎస్ అధికార ప్రతినిధి మధుసూధన్ యాదవ్,మాజీ సర్పంచ్ రమేష్ బాబు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల ఆత్మహత్యలను ప్రభుత్వం నిరోధించాలి:వైయస్సార్ టిపి జిల్లా సమన్వయకర్త మద్దెల ప్రసాదరావు



మధిరజులై 16, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న లక్షా 90 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగుల ఆత్మహత్యలను నిరోధించాలని వైయస్సార్ తెలంగాణ ఖమ్మం జిల్లా సమన్వయకర్త మద్దెల ప్రసాద రావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మధిరలో విలేకరులతో మాట్లాడుతూ నిధులు, నీళ్లు, నియామకాల కోసమే తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఏడేళ్లు అవుతున్నా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించడం లేదన్నారు. ఏడేళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులు విసిగిపోయి మనోవేదనతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో పెనుబల్లి మండలం గంగాదేవి పాడు గ్రామానికి చెందిన నిరుద్యోగి నాగేశ్వరరావు ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి, కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ నిరుద్యోగుల్లో ఆశలను కల్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు కనీసం నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేశారన్నారు. ఉద్యోగ ప్రకటనలు లేకపోవటం, నిరుద్యోగ భృతి ఇవ్వక వయోపరిమితి మించిపోవడంతో నిరుద్యోగులు నిరాశా నిస్పృహలకు లోనై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులు ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని,నిరుద్యోగులకు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అండగా ఉంటుందన్నారు. నిరుద్యోగుల సమస్యల పై ప్రతి మంగళవారం వైఎస్ షర్మిల నిరుద్యోగ దీక్ష చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు.

## మధిర మండల కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



మధిరజులై 16, ప్రజాపాలన ప్రతినిధి:పెట్రోల్,డీజిల్ ,గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా రాజభవన్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులను మధిర రూరల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీసుస్టేషన్ కు తరలించారు. అరెస్టయినవారిలో సైదేల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు రొంపి మల్ల సర్పంచ్ ఎస్.కె మదర్ సాహెబ్, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల నాయకులు ఐల్లూరి సత్యనారాయణ రెడ్డి రామకృష్ణ లి ను అరెస్ట్ చేసి పోలీస్టేషన్ లో ఉంచారు. ఈ సందర్భంగా పులికొండ చిట్టిబాబు మాట్లాడుతూ సామాన్యులకు నిత్యావసర ధరలు పెంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలు డీజిల్ గ్యాస్ రేట్లు పెంచి సామాన్యులపై పెను భారం మోపుతున్నారని రాబోయే కాలంలో సామాన్య ప్రజలే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నాయకులకు బుద్ధి చెప్తారు అని వారన్నారు. అలాగే కెసీఆర్ పాలన రాచరికపు పాలను తలపిస్తుంది అని ప్రశ్నించే గొంతును నొక్కి వేయాలని చూస్తూ ఒక నియంత హిట్లర్ లా పాలన చేస్తున్నారని, ఇంకా ఎంతకాలము ఈ అరాచకాలు సాగవు కేసీఆర్ పాలనకు చరమగీతం పాడే సమయం వచ్చింది అని వారన్నారు.

## మడుపల్లి లో పాఠ్య పుస్తకాల పంపిణీ



మధిర జులై 16, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మండలంలోని మడుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ జరిగిందని పాఠశాల %ఎవీఖ%. పద్మావతి తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మధిర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శ్రీమతి విధ్యాలత గారు పాల్గొని విద్యార్థులు అందరు ప్రభుత్వం అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో %ంఎఎ% చైర్మన్ వేల్పుల రాజేశ్వరి, ఉపాధ్యాయులు బూసా కోటేశ్వర రావు, తోట నరసింహారావు,కృష్ణయ్య, చైతన్య, జ్యోతిర్మయి, కృష్ణవేణీ, గౌస్ మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫైలేరియా ప్రోగ్రామ్ ను తనిఖీ చేసిన పర్యవేక్షకుడు వీరేందర్



మధిర జులై 16, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున జిల్లా మలేరియా విభాగం నుండి జాతీయ పైలేరియా నిర్ములన మరియు నులిపురుగుల నివారణ కార్యక్రమం మండలం లో అన్ని గ్రామాల్లో %సతీ% వెంకటేష్ మాటూరు పేట పుష్పలత దెందుకురు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో పారామెడికల్ సిబ్బంది ఐకేపీ అంగన్వాడీ మెప్మా సిబ్బంది స%శీ%యుక్త%శీ%గా గురువారం నుండీ సామూహిక బోధ వ్యాది నులిపురుగులు నివారణ మాత్రలు మ్రింగించే కార్యక్రమం జరుగుతున్న విషయం విధిత మే. ఈరోజు ఈ కార్యక్రమంను పరిశీలించుటకు ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సుల్టేన్ట్ (%ఔనూ% పర్యవేక్ష కుడు )శ్రీ వీరేందర్ మండల పరదిలొని వంగవీడు సిరిపురం మధిర టౌన్ సుందరయ్య నగర్ లొని ఇంటింటికి తిరిగి మాపో అప్ రౌండ్ నిర్వహిస్తున్న సిబ్బంది పని తీరు పరిశీలించి 100%విజయవంత%శీ% చేయాలి అని పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పరివేక్ష కులు భాస్కర్ రావు, లంకా కొండయ్య , మరియరాణి సుబ్బలక్ష్మి, కాంత లీలా, %జూష్త్రఅ% శాంతి రాణి,%ఖఅఎ% లు సంధ్య విజయకుమారి,సుజాత, సరస్వతి ఆశలు ఐకేపీ అంగన్వాడీ లు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## చలో రాజ్ భవన్ ముట్టడి లో ఉమ్మడి జిన్నారం మండల నాయకులు



జిన్నారం, జులై 16, ప్రజాపాలన ప్రతినిధి:పెట్రోల్ డీజిల్ ధరల పెరుగుదలకు నిరసిస్తూ చలో రాజ్ భవన్ కార్యక్రమనికి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఉమ్మడి జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మండల ఎంపిపి రవీందర్ గౌడ్, బొల్లారం వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, జిన్నారం మండల వైస్ ఎంపీపీ గంగు రమేష్, యనగండ్ల నరేందర్ గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపిటిసి గోవర్ధన్ గౌడ్, ప్రతాపరెడ్డి, నర్సింగ్ రావు, మైపాల్ రెడ్డి తరలివెళ్లారు. ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చిన ఛలో కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని కాంగ్రెస్ పార్టీ నేతలు శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు

## నిరుద్యోగుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన.. మంత్రి నీరంజన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం




శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : బీజేవైయం శేరిలింగంపల్లి అసెంబ్లీ ఆధ్వర్యంలో కొండాపూర్ ఆర్టీఏ చౌరస్తాలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నీరంజన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేవైయం ప్రధాన కార్యదర్శి కుమ్మరి జితేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగులను అగౌరపరిచేలా, ఉద్యోగ ప్రకటన లేదు, ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలి, సంవత్సరానికి రెండు సార్లు వానకాలం, యశాంగి సమయంలో నిరుద్యోగులు హమాలి చేసుకొవాలని అన్నటువంటి మాటలను బీజేవైయం తీవ్రంగా ఖండిస్తుంది, మంత్రి నిరంజన్ రెడ్డిని మంత్రి వర్గం నుండి సస్పెండ్ చేయాలి, ఇంటికి ఒక్క ప్రభుత్వ ఉద్యోగం, నిరుద్యోగులకు ప్రతీ నెల నిరుద్యోగ భృతి ఇస్తామని , ఎన్నికల్లో హామీ ఇచ్చి గద్దె నెక్కిన సీఎం కేసీఆర్, ఈ రోజు మంత్రులతో నిరుద్యోగుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయించడం దారుణం, ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ నెరవేర్చాలి, లేని పక్షంలో రానున్న రోజుల్లో బీజేవైయం ఆధ్వర్యంలో మరింతగా ఉద్యమించి, నిరుద్యోగులకు విద్యార్థిని విద్యార్థులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైయం రాష్ట్ర నాయకులు నిరటి చంద్రమోహన్, బీజేవైయం జిల్లా కార్యదర్శి సాయి, బీజేవైయం నాయకులు రాజేందర్ రెడ్డి , కుమార్ సాగర్, బీజేవైయం డివిజన్ అధ్యక్షులు నవీన్ రెడ్డి , సిద్దూ , శివ కుమార్ , మధుసూదన్ రావు ,బీజేవైయం డివిజన్ నాయకులు మున్నూరు సాయి ,అచ్యుత్ రెడ్డి ,సాయి మురళి ,మన్యం ,సతీష్ గౌడ్ , శ్రీను నాయక్ , రవీంద్ర నాయక్ , సురేష్ ,శివశంకర్ గౌడ్ ,మనోజ్ ,శివాజీ ,మహేష్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మధిర ఎన్ఆర్ఐ సాయికుమార్



మధిర ప్రజా పాలన ప్రతినిధి 16వ తేదీనసాయి కుమార్ జన్మదిన సందర్భంగా నిరుపేదలకు నిత్యావసర సరుకులు బియ్యం పంపిణీ.మధిర ఎస్సీ కాలనీ కి చెందిన వితంతువులు వృద్ధుల 4 కుటుంబాలకు అండగా మైనీడీ శ్రీనివాస రావు శారదా దేవి గార్ల కుమారుడు కోడలు మైనీడీ యుధిష్ఠిర సాయి కుమార్ సుచరితలి సహకారంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. గురువారంమధిర ఎస్సీ కాలనీ నందు వితంతు మహిళలు నిరుపేద కుటుంబాలకు ఎన్ఆర్ఐ స్నేహితులు యడవల్లి నాగభూషణం గారి ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం, కేజీ కంది పప్పు, ఆయిల్ ప్యాకెట్ సబ్బు పంపిణీ చేశారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 17, జులై 2021

# విప్లవోద్యమాన్ని అవహేళన చేయకండి

అమరులు హరిభూషణ్, సారక్కల గురించి పాణి జూలై 2న 'ఆంధ్రజ్యోతి'లో రాసిన వ్యాసం గురించి డానీ 'ఆంధ్రజ్యోతి'లోనే 7వ తేదీన కొన్ని ప్రశ్నలు లేవనెత్తారు. హరిభూషణ్, సారక్కలు ఏ విప్లవంలో పాల్గొన్నారు అని 'కొండపల్లి సీతారామయ్యతో కలిసి సన్నిహితంగా పనిచేసినానని' చెప్పే డానీ వేసిన వితండమైన ప్రశ్నకు జవాబు చెప్పడం లేదు గానీ, మరో రెండు ప్రశ్నల గురించి మాత్రమే ఇక్కడ ప్రస్తావిస్తాను. నూతన ప్రజాస్వామిక విప్లవం అనే కాన్సెప్ట్ 'బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు సమాజానికి కూడా వర్తిస్తుందా?' అని ఆ రెండింటికీ పోటీ పెట్టారు. సమాజంలో ఉన్న పీడక వర్గాలు భూస్వామ్య వర్గం దళారీ పెట్టుబడిదారీ వర్గం. వీటిపై నియంత్రణ, పట్టు ఉన్న సామ్రాజ్యవాదులు బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు సమాజంగా అవతరించడం అంటే ఆ వర్గాలు తాము పాలించే తీరులో ఏ మేరకైనా ఉన్న ప్రజాస్వామిక ముసుగును తీసేసి నియంతృత్వ/ఫాసిస్టు పాలనను నెలకొల్పడమే. ఆ పని హిందూత్వవాదులు చేస్తున్నారు కనుక, దాని వెనక ఉన్న భావజాలం బ్రాహ్మణవాదం కనుక దానిని బ్రాహ్మణీయ ఫాసిజం అంటున్నాము. అంత మాత్రాన కొత్త దోపిడీ వర్గాలు పుట్టుకొని వచ్చాయనో ప్రధాన వైరుధ్యాలు మారిపోయాయనో అర్థం కాదు. కాకపోతే అటువంటి ఫాసిజానికి గురయ్యే సెక్షన్లు పెరిగిపోతుంటాయి కాబట్టి వారందరినీ సమీకరించడం, కొన్ని సందర్భాల్లో పాలకవర్గం లోని ఒక సెక్షను కూడా ఆ దాడులకు తీవ్రంగా గురై ఇతర పీడిత ప్రజలతో కలిసిరావడానికి సిద్ధమయ్యే అవకాశం ఉంది. కాబట్టి వారిని కూడా కలుపుకు పోయే ఎత్తుగడలు అవలంబించాల్సి ఉంటుంది. నూతన ప్రజాస్వామిక విప్లవం అనే కాన్సెప్టు వంద ఏళ్ళ కింద పుడితే, సోషలిస్టు విప్లవమనే కాన్సెప్టు ఇంకా పాతది. ఎంత పాతది అనేది కాదు విషయం. వాటి ప్రాసంగికత ఎంత అనేదే ముఖ్యం. సోషలిస్టు సమాజాలు అపజయానికి గురై పెట్టుబడిదారీ సమాజాలుగా మారిపోయాయి కాబట్టి, సోషలిజం అనే కాన్సెప్టు కూడా కాలం చెల్లిన కాన్సెప్టు అనే వాళ్ళు కోకొల్లలు. మన దేశం అర్ధ వలస అర్ధ భూస్వామ్య సమాజమైనా, లేదా కొందరు భావిస్తున్నట్టు పెట్టుబడిదారీ దేశమైనా ప్రస్తుతం దేశ ప్రజానీకంపై జరుగుతున్న ఫాసిస్టు దాడులను ప్రతిఘటించడానికి కలిసి పనిచేయడానికి ఆటంకం కావలసిన అవసరం లేదు. ఇంకా ఎన్నో రైతాంగ, కార్మిక, విద్యార్థి, ఆదివాసీ, మహిళా సమస్యలపై గానీ, మైనారిటీలపై దాడులకు వ్యతిరేకంగా కానీ ప్రజా పోరాటాలు నిర్మించడానికి గానీ, సంయుక్తంగా కలిసి పని చేయడానికి గానీ అడ్డు రావలసిన పని లేదు. పాణి రాసిన నివాళి పరిధిలోకి రాని విషయాలను, ప్రశ్నలను సంధించి నిందించడం వల్ల ప్రయోజనం ఏమీ లేదు. ఇక, అస్తిత్వ సమూహాలైన ఆదివాసులు, దళిత బహుజనులు, మహిళల ప్రస్తావన ఉంది గానీ మత మైనారిటీల ప్రస్తావన విప్లవోద్యమంలో ఉన్నట్టు పాణి రాసిన వ్యాసంలో కనిపించలేదనీ, అందువల్ల బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు సమాజం మీద పోరు విప్లవోద్యమ ఎజెండాలో లేదని అర్థం అని డానీ నిర్ధారణకు కూడా వచ్చేశారు. భారతదేశంలో వర్గ విశ్లేషణతో పాటు మన దేశపు ప్రత్యేక లక్షణాలు/ప్రత్యేక సమూహాల సమస్యలు అని విప్లవోద్యమం చేసిన విశ్లేషణలో జాతుల సమస్య, కుల సమస్య అందులోనూ ప్రత్యేకంగా దళితుల సమస్య, ఆదివాసీలు, మహిళలు, మత మైనారిటీలకు సంబంధించిన సమస్య, అందులోనూ ముఖ్యంగా ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్య అని ప్రస్తావించి వీటి గురించి ఏ వైఖరి చేపట్టాలి, ఏ చర్యలు చేపట్టాలి అని విస్పష్టమైన వైఖరితోనే ఉంది. మన దేశంలో రాజ్యం, రాజ్యవ్యవస్థలు హిందూత్వవాదులకు దన్నుగా నిలుస్తున్నాయనీ, మత మైనారిటీలపై ముఖ్యంగా ముస్లింలపై చాలా వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నాయనీ అందువల్ల హిందూ మతతత్వం ప్రధాన ప్రమాదకారిగా పరిణమించిందని 1990 లలోనే బిజెపి అధికారంలోకి రాక ముందు రెండున్నర దశాబ్దాల క్రితమే విశ్లేషించి అందుకనుగుణంగా కార్యక్రమాలను రూపొందించుకున్నది. ఆ దిశగా ప్రతిఘటనను నిర్మించాలని అందరికీ పిలుపును ఇస్తోంది. విప్లవోద్యమానికి ఆ అవగాహన ఉన్నందు వల్లనే, భీమా కోరేగావ్ కేసులో కూడా ఇతర హాస్యాస్పద ఆరోపణలతో పాటు, హిందూత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా ఐక్య వేదికలు నిర్మిస్తున్నారని కూడా రాజ్యం నేరారోపణ చేస్తున్నది. కొంచెం సన్నిహితంగా పరిశీలించే వారికి ఇది తెలియని విషయమేమీ కాదు. ఇదంతా అవగాహనకు సంబంధించిన విషయం. ఆచరణకు సంబంధించి చూస్తే తొలి నాటి కమ్యూనిస్టు పార్టీలో ఉన్నత నాయకత్వ స్థానం వరకు ఎంతో మంది ముస్లిం సమాజం నుండి వచ్చిన వారు ఎదిగినప్పటికీ, నేటి విప్లవోద్యమం మాత్రం ఇతర మత మైనారిటీలతో సహా ముస్లింలకు మిత్రుడుగా మాత్రమే స్థానం పొందగలిగింది కానీ, వారిని విప్లవోద్యమంలో తగు మాత్రంగా భాగస్వాములను చేయడంలో మాత్రం విజయవంతం కాలేదు. అందుకు భావజాలపరంగా అంతర్జాతీయంగానూ, మన దేశంలోనూ వచ్చిన ఎన్నో పరిణామాలు కూడా ఒక కారణమైనప్పటికీ, అందుకు సంబంధించి ఆచరణాత్మకంగా ఏం చేయాలనేది విప్లవోద్యమం ఆలోచించుకోవలసే ఉంది కానీ, బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టు సమాజానికి వ్యతిరేకంగా పోరాటం చేయడం విప్లవోద్యమ ఎజెండాలోనే లేదనడం మాత్రం డానీ విప్లవోద్యమం మీద అప్పుడప్పుడు దుమ్మెత్తి పోయడంలో భాగంగా చేస్తున్న పని మాత్రమే. ఎన్‌డిఏ కూటమిని ఓడించడానికి ఒక పార్లమెంటరీయేతర ఉద్యమంగా విప్లవోద్యమం ప్రత్యక్షంగా చేయగలిగేది లేదు కానీ, ఫాసిజానికి వ్యతిరేకంగా అన్ని రకాల పోరాటాన్ని నిర్మించే క్రమంలో హిందూత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా పెరిగే చైతన్యం ప్రజలలో విస్తృత స్థాయిలో ఏర్పడితే అది పరోక్షంగా ఎన్‌డిఏ ఓటమికి దారితీసే అవకాశం ఉంటుంది. ఇక్కడ ఐక్య పోరాటాలకు అవకాశం ఉంటుంది. అంతే కానీ, 'బాఖీ సబ్ బక్వాస్' అని చులకనగా తీసేయడం వల్ల ఒరిగేది ఏమీ లేదు, అలవాటులో భాగంగా మళ్ళీ ఒక సారి విప్లవోద్యమాన్ని చులకన చేసి మాట్లాడటం తప్పు.

# ఇరకాటంలో భారత్

2001 నుండి వరుసగా వచ్చిన భారత ప్రభుత్వాలన్నీ కూడా అమెరికా దురాక్రమణకు మద్దతిచ్చేలానే ఆఫ్ఘన్ విధానాన్ని అనుసరిస్తూ వచ్చాయి. ఆఫ్ఘన్‌లో అభివృద్ధి ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల నిర్మాణాలకు కోట్లాది డాలర్లను ఖర్చు పెట్టడం ద్వారా జాతి నిర్మాణంలో సాయపడుతూ వస్తున్నాయి. పర్యవసానాల గురించి ఏమాత్రమూ పట్టించుకోకుండానే అమెరికా బలగాల ఉపసంహరణ జరిగిన నేపథ్యంలో ... మోడీ ప్రభుత్వం తన ఏకపక్ష అమెరికా అనుకూల విదేశాంగ విధానాన్ని పున: పరిశీలించుకోవాల్సి వుంది. అమెరికాతో అభివృద్ధి చెందుతున్న వ్యూహాత్మక పొత్తును కూడా సమీక్షించుకోవాల్సి వుంది. ఆఫ్ఘనిస్తాన్‌లో కింది స్థాయి మౌలిక పరిస్థితులు చాలా వేగంగా మారిపోతున్నాయి. అమెరికా బలగాల ఉపసంహరణ దాదాపు పూర్తి కావస్తున్న నేపథ్యంలో గత కొద్ది వారాలుగా దేశవ్యాప్తంగా తాలిబన్లు రెచ్చిపోయి, ముందుకు చొచ్చుకు పోతున్నారు. దేశంలో 85 శాతానికి పైగా భూభాగం తమ అధీనంలోనే వుందని తాలిబన్ ప్రకటించింది. అయితే, ఇది వాస్తవమా కాదా అనేది పక్కనబెడితే తాలిబన్లు ముందుకు చొచ్చుకుపోవడం ముఖ్యంగా ఉత్తర ప్రాంతంలో రెచ్చిపోతున్న వేగం చూస్తుంటే ప్రతి ఒక్కరూ విస్మయం చెందుతున్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లో 20 ఏళ్ళ యుద్ధం సాగించిన తర్వాత అమెరికా అవమానకరమైన రీతిలో పరాజయాన్ని మూటకట్టుకుంది. 2001 సెప్టెంబరులో అమెరికాలో తీవ్రవాద దాడుల తర్వాత అప్పటి అధ్యక్షుడు బుష్ ఆఫ్ఘనిస్తాన్‌పై దాడికి ఆదేశించారు. తీవ్రవాదంపై పోరును ప్రారంభించాలన్నారు. చక్రం గిర్రున తిరిగింది. 1980వ దశకంలో సోవియట్ మద్దతు వున్న ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి ముజాహిదీన్లకు అమెరికా నిధులు, ఆయుధాలు అందచేసింది. జిహాద్‌లో చేరిన వారిలో ఒసామా బిన్ లాడెన్ వంటి శక్తులు వున్నాయి. దశాబ్దం తర్వాత, అమెరికా, ముజాహిదీన్ల వారసులైన తాలిబన్లపై చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తోంది. అధికారం నుండి తాలిబన్లను కూలదోసిన తర్వాత, అమెరికా తన ఇష్టానుసారం 'ప్రజాస్వామ్య ముసుగు'లో ఒక సరళమైన పాలనను నెలకొల్పింది. రెండు దశాబ్దాల పాటు వైమానిక యుద్ధం, ప్రత్యేక బలగాల కార్యకలాపాలు ఏవీ కూడా తాలిబన్ల చర్యలను అణచివేయలేకపోయాయి. గత కొన్నేళ్ళలో రెండు లక్షల కోట్ల డాలర్లను ఖర్చు పెట్టిన తర్వాత, 2,312 మంది సైనికుల ప్రాణ త్యాగాల తర్వాత వరుసగా వచ్చిన అమెరికా ప్రభుత్వాలన్నీ తమ ఆక్రమణను, సైనిక బలగాల మోహరింపును తగ్గిస్తూ వచ్చాయి. ఎట్టకేలకు సెప్టెంబరు నాటికల్లా అమెరికా-నాటో బలగాలన్నీ వైదొలగుతాయని బైడెన్ ప్రకటించారు. ఈ 20 ఏళ్ళ యుద్ధం ఇప్పటికి 47,600 మంది పౌరుల ప్రాణాలను బలిగొంది. అందులో 40 శాతం అమెరికా వైమానిక దాడుల్లో మరణించినవారే. దోహాలో తాలిబన్లతో ట్రంప్ ప్రభుత్వం చర్చలు ప్రారంభించింది. శాంతి ఒప్పందాన్ని కూడా ప్రకటించారు. కానీ, తాత్కాలిక పరివర్తనా ప్రణాళికకు సంబంధించి ఆఫ్ఘన్ ప్రభుత్వ ప్రతినిధులతో తాలిబన్లు జరిపిన చర్చలు స్తంభించాయి. ఆఫ్ఘనిస్తాన్‌ను ఈనాడు అమెరికన్లు వదిలిపెట్టిన తీరు చాలా విచిత్రంగా వుంది. తాము ఆక్రమించుకున్న దేశాలు శిధిలమైన తర్వాత ఆ దేశాలను విడిచి వెళ్లిపోతారు. ఇరాక్‌లో జరిగింది ఇదే. అమెరికా రూపొందించిన, శిక్షణ ఇచ్చిన ఆఫ్ఘనిస్తాన్ నేషనల్ ఆర్మీ ప్రస్తుత పరిస్థితులకు సరిపోయేలా లేదు. చాలామంది సైనికులు లొంగిపోవడమో లేదా పారిపోవడమో చేస్తున్నారు. అమెరికా బలగాల ఉపసంహరణ జరిగిన ఆరు మాసాల తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌ను మొత్తంగా తాలిబన్ స్వాధీనం చేసుకుంటుందని అమెరికా నిఘా వర్గాలు అంచనా వేశాయి. అయితే తాలిబన్లు స్వాధీనం చేసుకున్నంత మాత్రాన సుస్థిరత వచ్చేయదు. ప్రస్తుతం, ప్రభావితం చేయగల జాతుల నేతలతో సంబంధాలు వున్న మిలీషియన్లు రంగంలో వున్నారు. అమెరికాచే శిక్షణ పొందిన సైనికులు వున్నారు. వీరందరూ కలిసి ప్రచ్ఛన్న యుద్ధం నెలకొల్పే పరిస్థితులు సృష్టిస్తున్నారు. గత నాలుగు దశాబ్దాలుగా హింస, ఘర్షణలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇదొక అత్యంత అధ్వాన్నమైన పరిస్థితి కానుంది. సంబంధిత పక్షాల అవగాహన ఆధారంగా తాలిబన్ ప్రాతినిధ్యంతో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడడమే ఇటువంటి విపత్కర పరిస్థితులను నివారించగలిగేందుకు గల ఏకైక మార్గం. తాలిబన్, ఆఫ్ఘన్ ప్రభుత్వం, ఇతర ప్రతినిధుల మధ్య ఒక ఒప్పందం కుదరడానికి దోహాలో చివరి యత్నం జరిగింది. అయితే, ఈ ప్రయత్నాలన్నిటికీ భారత్ చాలా దూరంగా వుంది. తాలిబన్లతో తనకు గల సంబంధాలను గతంలోనే విడిచిపెట్టింది. 2001లో వాజ్‌పేయి ప్రభుత్వం ఆఫ్ఘనిస్తాన్‌పై అమెరికా దాడికి గానూ సైనిక పరమైన మద్దతు ఇవ్వడానికి ముందుకొచ్చింది. కానీ పాకిస్తాన్ ద్వారా తమ కార్యకలాపాలు చక్కబెట్టుకోవాలని అమెరికా భావించింది. ఇది, అప్పటి బిజెపి ప్రభుత్వానికి తీవ్ర నిరాశను కలిగించింది. అప్పటి నుండి, ఆఫ్ఘనిస్తాన్ వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల నిర్మాణ కార్యక్రమాల్లో అమెరికాతో కలిసి భారత్ పని చేస్తోంది. మోడీ ప్రభుత్వానికి మరింత అవమాన భారం కల్పించేలా, తాలిబన్లతో చర్చలు చేపట్టాలని అమెరికా నిర్ణయించింది. ఎలాంటి సూత్రబద్ధత లేకుండానే చర్చలకు దిగింది. ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొన్న మోడీ ప్రభుత్వం దోహాలో తాలిబన్లతో సంబంధాలు నెలకొల్పుకోవడానికి ప్రయత్నించింది. తాలిబన్లతో అనుసంధానకర్తలుగా వున్న ఇరాన్, రష్యా ప్రభుత్వాలతో చర్చలు జరపడానికి విదేశాంగ మంత్రి జైశంకర్ ఆ దేశాలకు పలుసార్లు పర్యటించారు. అయితే, బలవంతంగా తాలిబన్ స్వాధీనం చేసుకోవడంలోని చట్టబద్ధతపై సందేహాలు వ్యక్తం చేస్తూ మాస్కోలో పత్రికా సమావేశంలో జైశంకర్ చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే, ప్రస్తుతం తలెత్తుతున్న వాస్తవికతలకు భారత్ దూరంగా ఎలా వుందో తేటతెల్లమవుతోంది. ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్ నుండి అమెరికన్లు వైదొలగుతుండడంతో, ఇప్పుడు దృష్టి అంతా, అక్కడ శాంతి భద్రతలతో ప్రత్యక్ష ప్రమేయమున్న ప్రాంతీయ శక్తులపైకి మళ్ళింది. ఆఫ్ఘనిస్తాన్ పొరుగు దేశాలైన రష్యా, చైనా, భారత్, పాకిస్తాన్, సెంట్రల్ ఆసియా దేశాలైన తజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, కిర్గిస్తాన్, కజకస్తాన్‌లు సభ్య దేశాలుగా వున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ)లో ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్‌లు అబ్జర్వర్ హోదాలో వున్నాయి. ప్రస్తుతం తజకిస్తాన్ రాజధాని నగరమైన దుషాంబెలో 13, 14 తేదీల్లో ఎస్‌సిఓ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. ఆఫ్ఘనిస్తాన్‌పై ఎస్‌సిఓ కాంటాక్ట్ గ్రూపు కూడా సమావేశమైంది. ఈ సమావేశానికి హాజరవుతున్న జై శంకర్ ప్రాంతీయ దేశాల మద్దతు కలిగిన రాజకీయ పరిష్కారం కోసం ఎస్‌సిఓ చేస్తున్న సమిష్టి కృషిలో చేతులు కలపగలరని ఆశిస్తున్నారు. తాలిబన్‌కి సాంప్రదాయ మద్దతుదారైన పాకిస్తాన్‌కి సంబంధించినంత వరకు, ఇదొక అనూహ్యమైన పరిస్థితే. దీనివల్ల ఆ దేశ ప్రయోజనాలు, సుస్థిరత దెబ్బతినవచ్చు. పాక్ జాతీయ భద్రతా సలహాదారు మొయీద్ యూసుఫ్ ఈ నెల 9న పాకిస్తానీ పార్లమెంట్ విదేశీ సంబంధాల కమిటీ సెనెట్ ముందు హాజరై మాట్లాడారు. ఆఫ్ఘనిస్తాన్‌పై పాకిస్తాన్ విస్తృత విధాన చట్రాన్ని వెల్లడించారు. మొదటగా, తాలిబన్, ఆఫ్ఘన్ ప్రభుత్వానికి మధ్య అధికార పంపిణీ ఒప్పందం జరిగేలా ప్రయత్నాలు చేయాలి.

# విప్లవోద్యమాన్ని అవహేళన చేయకండి

అమరులు హరిభూషణ్, సారక్కల గురించి పాణి ఒక రాసిన వ్యాసం గురించి డానీ 7వ తేదీన కొన్ని ప్రశ్నలు లేవనెత్తారు. హరిభూషణ్, సారక్కలు ఏ విప్లవంలో పాల్గొన్నారు అని 'కొండపల్లి సీతారామయ్యతో కలిసి సన్నిహితంగా పనిచేసినానని' చెప్పే డానీ వేసిన వితండమైన ప్రశ్నకు జవాబు చెప్పడం లేదు గానీ, మరో రెండు ప్రశ్నల గురించి మాత్రమే ఇక్కడ ప్రస్తావిస్తాను. నూతన ప్రజాస్వామిక విప్లవం అనే కాన్సెప్ట్ 'బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు సమాజానికి కూడా వర్తిస్తుందా?' అని ఆ రెండింటికీ పోటీ పెట్టారు. సమాజంలో ఉన్న పీడక వర్గాలు భూస్వామ్య వర్గం దళారీ పెట్టుబడిదారీ వర్గం. వీటిపై నియంత్రణ, పట్టు ఉన్న సామ్రాజ్యవాదులు బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు సమాజంగా అవతరించడం అంటే ఆ వర్గాలు తాము పాలించే తీరులో ఏ మేరకైనా ఉన్న ప్రజాస్వామిక ముసుగును తీసేసి నియంతృత్వ/ఫాసిస్టు పాలనను నెలకొల్పడమే. ఆ పని హిందూత్వవాదులు చేస్తున్నారు కనుక, దాని వెనక ఉన్న భావజాలం బ్రాహ్మణవాదం కనుక దానిని బ్రాహ్మణీయ ఫాసిజం అంటున్నాము. అంత మాత్రాన కొత్త దోపిడీ వర్గాలు పుట్టుకొని వచ్చాయనో ప్రధాన వైరుధ్యాలు మారిపోయాయనో అర్థం కాదు. కాకపోతే అటువంటి ఫాసిజానికి గురయ్యే సెక్షన్లు పెరిగిపోతుంటాయి కాబట్టి వారందరినీ సమీకరించడం, కొన్ని సందర్భాల్లో పాలకవర్గం లోని ఒక సెక్షను కూడా ఆ దాడులకు తీవ్రంగా గురై ఇతర పీడిత ప్రజలతో కలిసిరావడానికి సిద్ధమయ్యే అవకాశం ఉంది. కాబట్టి వారిని కూడా కలుపుకు పోయే ఎత్తుగడలు అవలంబించాల్సి ఉంటుంది. నూతన ప్రజాస్వామిక విప్లవం అనే కాన్సెప్టు వంద ఏళ్ళ కింద పుడితే, సోషలిస్టు విప్లవమనే కాన్సెప్టు ఇంకా పాతది. ఎంత పాతది అనేది కాదు విషయం. వాటి ప్రాసంగికత ఎంత అనేదే ముఖ్యం. సోషలిస్టు సమాజాలు అపజయానికి గురై పెట్టుబడిదారీ సమాజాలుగా మారిపోయాయి కాబట్టి, సోషలిజం అనే కాన్సెప్టు కూడా కాలం చెల్లిన కాన్సెప్టు అనే వాళ్ళు కోకొల్లలు. మన దేశం అర్ధ వలస అర్ధ భూస్వామ్య సమాజమైనా, లేదా కొందరు భావిస్తున్నట్టు పెట్టుబడిదారీ దేశమైనా ప్రస్తుతం దేశ ప్రజానీకంపై జరుగుతున్న ఫాసిస్టు దాడులను ప్రతిఘటించడానికి కలిసి పనిచేయడానికి ఆటంకం కావలసిన అవసరం లేదు. ఇంకా ఎన్నో రైతాంగ, కార్మిక, విద్యార్థి, ఆదివాసీ, మహిళా సమస్యలపై గానీ, మైనారిటీలపై దాడులకు వ్యతిరేకంగా కానీ ప్రజా పోరాటాలు నిర్మించడానికి గానీ, సంయుక్తంగా కలిసి పని చేయడానికి గానీ అడ్డు రావలసిన పని లేదు. పాణి రాసిన నివాళి పరిధిలోకి రాని విషయాలను, ప్రశ్నలను సంధించి నిందించడం వల్ల ప్రయోజనం ఏమీ లేదు. ఇక, అస్తిత్వ సమూహాలైన ఆదివాసులు, దళిత బహుజనులు, మహిళల ప్రస్తావన ఉంది గానీ మత మైనారిటీల ప్రస్తావన విప్లవోద్యమంలో ఉన్నట్టు పాణి రాసిన వ్యాసంలో కనిపించలేదనీ, అందువల్ల బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు సమాజం మీద పోరు విప్లవోద్యమ ఎజెండాలో లేదని అర్థం అని డానీ నిర్ధారణకు కూడా వచ్చేశారు. భారతదేశంలో వర్గ విశ్లేషణతో పాటు మన దేశపు ప్రత్యేక లక్షణాలు/ప్రత్యేక సమూహాల సమస్యలు అని విప్లవోద్యమం చేసిన విశ్లేషణలో జాతుల సమస్య, కుల సమస్య అందులోనూ ప్రత్యేకంగా దళితుల సమస్య, ఆదివాసీలు, మహిళలు, మత మైనారిటీలకు సంబంధించిన సమస్య, అందులోనూ ముఖ్యంగా ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్య అని ప్రస్తావించి వీటి గురించి ఏ వైఖరి చేపట్టాలి, ఏ చర్యలు చేపట్టాలి అని విస్పష్టమైన వైఖరితోనే ఉంది. మన దేశంలో రాజ్యం, రాజ్యవ్యవస్థలు హిందూత్వవాదులకు దన్నుగా నిలుస్తున్నాయనీ, మత మైనారిటీలపై ముఖ్యంగా ముస్లింలపై చాలా వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నాయనీ అందువల్ల హిందూ మతతత్వం ప్రధాన ప్రమాదకారిగా పరిణమించిందని 1990 లలోనే బిజెపి అధికారంలోకి రాక ముందు రెండున్నర దశాబ్దాల క్రితమే విశ్లేషించి అందుకనుగుణంగా కార్యక్రమాలను రూపొందించుకున్నది. ఆ దిశగా ప్రతిఘటనను నిర్మించాలని అందరికీ పిలుపును ఇస్తోంది. విప్లవోద్యమానికి ఆ అవగాహన ఉన్నందు వల్లనే, భీమా కోరేగావ్ కేసులో కూడా ఇతర హాస్యాస్పద ఆరోపణలతో పాటు, హిందూత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా ఐక్య వేదికలు నిర్మిస్తున్నారని కూడా రాజ్యం



నేరారోపణ చేస్తున్నది. కొంచెం సన్నిహితంగా పరిశీలించే వారికి ఇది తెలియని విషయమేమీ కాదు. ఇదంతా అవగాహనకు సంబంధించిన విషయం. ఆచరణకు సంబంధించి చూస్తే తొలి నాటి కమ్యూనిస్టు పార్టీలో ఉన్నత నాయకత్వ స్థానం వరకు ఎంతో మంది ముస్లిం సమాజం నుండి వచ్చిన వారు ఎదిగినప్పటికీ, నేటి విప్లవోద్యమం మాత్రం ఇతర మత మైనారిటీలతో సహా ముస్లింలకు మిత్రుడుగా మాత్రమే స్థానం పొందగలిగింది కానీ, వారిని విప్లవోద్యమంలో తగు మాత్రంగా భాగస్వాములను చేయడంలో మాత్రం విజయవంతం కాలేదు. అందుకు భావజాలపరంగా అంతర్జాతీయంగానూ, మన దేశంలోనూ వచ్చిన ఎన్నో పరిణామాలు కూడా ఒక కారణమైనప్పటికీ, అందుకు సంబంధించి ఆచరణాత్మకంగా ఏం చేయాలనేది విప్లవోద్యమం ఆలోచించుకోవలసే ఉంది కానీ, బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టు సమాజానికి వ్యతిరేకంగా పోరాటం చేయడం విప్లవోద్యమ ఎజెండాలోనే లేదనడం మాత్రం డానీ విప్లవోద్యమం మీద అప్పుడప్పుడు దుమ్మెత్తి పోయడంలో భాగంగా చేస్తున్న పని మాత్రమే. ఎన్‌డిఏ కూటమిని ఓడించడానికి ఒక పార్లమెంటరీయేతర ఉద్యమంగా విప్లవోద్యమం ప్రత్యక్షంగా చేయగలిగేది లేదు కానీ, ఫాసిజానికి వ్యతిరేకంగా అన్ని రకాల పోరాటాన్ని నిర్మించే క్రమంలో హిందూత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా పెరిగే చైతన్యం ప్రజలలో విస్తృత స్థాయిలో ఏర్పడితే అది పరోక్షంగా ఎన్‌డిఏ ఓటమికి దారితీసే అవకాశం ఉంటుంది. ఇక్కడ ఐక్య పోరాటాలకు అవకాశం ఉంటుంది. అంతే కానీ, 'బాఖీ సబ్ బక్వాస్' అని చులకనగా తీసేయడం వల్ల ఒరిగేది ఏమీ లేదు, అలవాటులో భాగంగా మళ్ళీ ఒక సారి విప్లవోద్యమాన్ని చులకన చేసి మాట్లాడటం తప్పు.

## మెట్‌పల్లిలో కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్




మెట్ పల్లి, జూలై 16 (ప్రజాపాలన ప్రతినిధి): రోజురోజుకు పెరిగిపోతున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపునకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, పిలుపు మేరకు కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు గారి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమానికి తరలి వెళుతున్న మెట్ పల్లి కి చెందిన కాంగ్రెస్ నాయకులను శుక్రవారం స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దీన్ పాషాతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విచ్చలవిడిగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించాలని చూస్తే అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. ఎన్ని అరెస్టులు చేసినా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. అరెస్ట్ అయిన వారిలో స్టేట్ మైనారిటీ కన్వీనర్ అబ్దుల్ హాఫీజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, నాయకులు మొహమ్మద్ మూకీమ్, కోటగిరి చైతన్య ఇతరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం



ఇబ్రహీంపట్నం, జూలై 16 (ప్రజాపాలన ప్రతినిధి ): భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బట్టు జకరయ్య, ఆధ్వర్యంలో తహశీల్దార్ గారికి వినతి పత్రం అందజేసారు, దీనిలో కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం కరోన కష్ట కాలంలో దేశంలో ఉన్నటువంటి పేద ప్రజలు ఆకలితో అలమటించకుండ ఉండకూదని ఏప్రిల్ నెల నుండి నవంబర్ నెల వరకు ఉచితంగా ఒక వ్యక్తికి సరిపోయే పదిహేను కిలోల బియ్యాన్ని అందించాలని నిర్ణయించారు, కానీ మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటివరకు పేదలకు బియ్యాన్ని సరఫరా చేయడం లేదు. ఈ నెలలో నరేంద్రమోదీ పంపించినటువంటి బియ్యాన్ని కూడా కనీసం పేద ప్రజలకు అందించకుండా మోసం చేస్తుండు, అదే విధంగా కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నడు దీనిని ఖండిస్తూ పేద ప్రజలకు బియ్యాన్ని అందించే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తీగల శ్రీధర్ రెడ్డి, దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, కిషన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్టేడి చిన్నయ్య ,మండల ప్రధాన కార్యదర్శిలు సుంచు రణదీర్, బండి గోపాల్, ఉపాధ్యక్షులు బాలు, కోశాధికారి కొమురయ్య, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు గడ్డం సంజీవ్, గిరిజన మోర్చా అధ్యక్షులు రాజేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు చాట్ల రాజేందర్ యువ మోర్చా కార్యదర్శి వంశీ, ఎండల ప్రశాంత్, గూడూరు గంగాధర్, మారుతి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్‌మల్నీడు వీరభద్రరావు మృతి

మధిర జులై 16, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీమధిర వాస్తవ్యులు రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్ శ్రీ మల్నీడు వీరభద్రరావుగారు 86నిన్న నిన్న రాత్రిఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రినందు కిడ్నీ ఫెయిల్యూర్ తో మృతి చెందారు మధిరలో వారి స్వగృహంలో వీరభద్రరావుగారి భౌతిక కాయాన్ని దర్శించి నివాళులు అర్పిస్తున్న తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మధిర మున్సిపల్ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకటనాగేశ్వరరావు తదితరులు కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతిని తెలియజేసారు తన వృత్తి సేవలతో రైతులయెడల ఆత్మీయుడుగా మెలిగి మంచి పేరు గడించిన డాక్టరుగారు శ్రీ వీరభద్రరావు గారని కొనియాడారుమన మధిర పూర్వ విద్యార్థి, మధిర వాస్తవ్యులు, మృదు స్వభావి, రిటైర్డ్ వెటనరీ డాక్టర్ శ్రీ మల్నీడి వీరభద్రరావు 86గారు యంత్రం, అనారోగ్యంతో ఖమ్మం లో, పరమపదించినారని, తెలుపుటకు చింతిస్తున్నాను. వారి ఆత్మకు సద్గతి చేకూరాలని పరమాత్ముని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియ చేస్తున్నాము: బాబు కృష్ణ ప్రసాద్ , మాధవరం నాగేశ్వరావుకార్యదర్శి, పూర్వ విద్యార్థి సంఘం, మధిర.

## వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరిష్




మేడిపల్లి, జూలై16 (ప్రజాపాలన ప్రతినిధి) : హబ్సిగూడ డివిజన్లో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పియన్ టి కాలనీ, రవీంద్రనగర్, సాయిచిత్ర నగర్ తదితర కాలనీలలో వరద ముంపు ప్రాంతాలను మున్సిపల్ ఏఈ కీర్తి, బీజేపీ నాయకులతో కలిసి స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరిష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద నీటి వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వరద నివారణ చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మరియు డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కక్కిరేణి హరిష్, ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, సంజయ్ పటేల్, బొమ్మగోని రఘుపతి గౌడ్, న్యాలకొండ సుమన్ రావు, గ్యార రవి, అల్మాపురి సురేష్, భాస్కర్ లు పాల్గొన్నారు

# 19న నెల్లూరు ఆనందయ్య మందు పంపిణీ

**25 వేల మందికి పంపిణీకి ఏర్పాట్లు**

**అయ్యప్ప ధర్మప్రచార సభ గౌరవ అధ్యక్షుడు ముఖేష్ గౌడ్**



మంచిర్యాల బ్యూరో , జూన్15, ప్రజాపాలన :కరోనా రహిత జిల్లాగా మార్చడానికి జిల్లాలో ఆనందయ్య ఆయుర్వేద మందులు పంపిని చేయనున్నట్లు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ (ఏబీఏపీ) జిల్లా గౌరవ అధ్యక్షుడు, మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మెన్ గాజుల ముఖేశ్ గౌడ్, ఏబీఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేతి తిరుమల్రావులు తెలిపారు. శుక్రవారం మంచిర్యాలలోని జుల రాజేష్ కాంప్లెక్స్లో ఏబీఏపీ జిల్లా అధ్యక్షుడు తోట ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 19న సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రం ఫారెస్ట్ కమ్యూనిటీహాల్ (ఎఫ్సీఏ)లో ప్రసిద్ది గాంచిన అయుర్వేద వైద్యుడు నెల్లూరు జిల్లా క్రిష్ణపట్నం వాసి ఆనందయ్య కోరానా నివారణ మందు పంపిణీ చేయుడం జరుగుతుందని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ భారతీ హెూళీకేరి, రామగుండం కమీషనర్ సత్యనారాయణ, ఎంఎల్ఎ దివాకర్రావులచే ప్రారంభించ నున్నట్లు వారు పేర్కొన్నారు. ఆనందయ్య మందుకు భారత ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపిందన్నారు. కరోనా వైరస్ సోకిన వారికీ కూడా మందు పంపిణీ చేయడం జరుగుతుందని వారి వివరాలు సేకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 19 సోమవారం ముందుగాఫ్రంట్లైన్ వారియర్స్తో పాటు, మధ్యతరగతి ప్రజలకు, లేబర్లు, ఆటో డ్రైవర్లకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆతర్వాత విడతల వారిగా అన్ని వర్గాల ప్రజలకు కరోనా నివారణ మందు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. మందు తీసుకునే వారు తప్పని సరిగా ఆధార్ కార్డుతో వారి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీఏపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రాజేశం, అధికార ప్రతినిధి మట్టపల్లి సంపత్ రావు, వాలంటరీ కమాండెంట్ కొండు నర్సింహారావు, తూముల నరేశ్, కోశాధికారి శివారెడ్డి, ఉపాధ్యక్షుడు రఘుపతిరావు, జోనల్ కార్యదర్శి అంబిలపు శ్రీనివాస్, డాక్టర్ చుంచు రాజ్కుమార్, నాయకులు ఒడ్నాల సత్యనారాయణ, వడ్డె శ్రీనివాస్, చారి, అర్వరాజు శ్రీనివాసరాజు, రఘువీర్, బేతి సత్యనారాయరావు, ఉప్పల క్రిష్ణా, వీ సంపత్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి డివిజన్‌లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లి పరిధిలోని సందయ్య నగర్, ఆర్జీకే కాలనీలో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కాలనీ వాసుల సమస్యలు తెలుసుకున్నారు. సందయ్య నగర్ కాలనీలోని చర్చ్ ఏరియా, మెయిన్ రోడ్డు లో విద్యుత్ స్తంభాలు, రోడ్లు సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ గురించి పరిశీలించారు, ఆర్జీకే కాలనీలోని వాటర్ ట్యాంక్ ను ప్రాంతాలను పరిశీలించి, కాలనీలో ఉన్న ప్రజలలతో మాట్లాడి త్రాగునీటి సమస్య గురించి కూడా అడిగి తెలుసుకున్నారు, ఆర్జీకే కాలనీలో కొన్ని చోట్ల రోడ్ల నిర్మాణం గురించి కూడా కాలనీ వాళ్ళు తెలియజేసారు. దానికి సానుకూలంగా స్పందించి తప్పకుండా సమస్యను పరిష్కరిస్తానని కార్పొరేటర్ తెలిపారు. కాలనీలో నీటి గుంతలు, చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు కోరారు. హనుమాన్ టెంపుల్ ముందు ఉన్న వర్షపునీటి గురించి కాలనీ వాళ్ళు తెలియజేయడంతో సమస్యను పరిష్కారం చేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ సునీల్, వార్డు మెంబర్ శ్రీకళ, సందయ్య నగర్ బస్తీ కమిటీ అధ్యక్షులు బస్వరాజు, సీనియర్ నాయకులు బసవయ్య, పట్లోళ్ల నర్సింహారెడ్డి, 10 బ్లాక్ ప్రెసిడెంట్ ఆర్ జమ్మయ్య, వెంకటేశ్వర్లు, ఎండి. ఆలీమ్, ఎ.రమేష్, శ్రీనివాస్, రామ్మోహన్, పుండరికర్, రాంరెడ్డి, రహమాన్, ఎం. రాజు,రాజేందర్, హరి, మహేందర్, భాగ్యలక్ష్మి, కుమారి, సుధారాణి, సభియా, నాజియా, కల్యాణి, రోజా, గౌశీయా కాలనీ వాసులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి అడుగు స్వచ్ఛ హైదరాబాద్ వైపు



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : చందానగర్ సర్కిల్ పరిధిలోని గృహల నుంచి చెత్త సేకరణ కోసం చందనగర్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం నందు శుక్రవారం చెత్తను రవాణా చేసేందుకు ఉపయోగించే 9 స్వచ్ఛ ఆటోలను లబ్ధిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేకపుడి గాంధీ, చందనగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హాఫీజ్ పేట్/మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్లు వి.పూజిత జగదీశ్వర్ గౌడ్, చందానగర్ డిప్యూటీ కమిషనర్ సుదంషులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్లు మాట్లాడుతూ స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వం, జీహెచ్ఎంసీతోనే కాదని, ప్రజలు సైతం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, కరోనా వేళ స్వచ్ఛత చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖామంత్రి కేటీఆర్ నాయకత్వంలో స్వచ్ఛతను, పారిశుధ్యాన్ని ఒక ప్రాధాన్యంగా తీసుకొని 2015లో స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు గుర్తు చేశారు, స్వచ్ఛ ఆటోల ద్వారా ఎంతో మందికి జీవనఉపాధి కల్గించడం జరుగుతుందని, ప్రభుత్వమే రు.6.95లక్షల విలువ చేసే ఆటోలను సబ్సిడీ ద్వారా రు.5.95లక్షలను రుణాలను అందించడం జరుగతుందని తెలిపారు. అనంతరం పరిశుద్ధ కార్మికులకు జీ.హెచ్.ఎం.సి ఆధ్వర్యంలో చాద్దర్లు, ఎల్.ఈ.డి బల్బులను అందచేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ కార్తిక్, శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాస్ టీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ రెడ్డి, జాకీర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల పట్ల తెలంగాణ ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నా: బీజేపీ మధిర పట్టణ కమిటీ



మధిర జులై 16, ప్రజాపాలన ప్రతినిధి: నిన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి నిరంజన్ రెడ్డి గారు, నిరుద్యోగులు పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోని, వాళ్లకు క్షమాపణ చెప్పాలని, డిమెండ్ చేస్తున్నాం,తెరాస పార్టీ ఎన్నికలప్పుడు హామీలిస్తూ ఎన్నికలు కాగానే ఇచ్చిన హామీలు మర్చిపోవటం అలవాటుగా చేసుకున్న, తెరాస నాయకులారా, మీకు రాజకీయ, సమాధి కట్టటానికి, దళితులు, బీసీలు, మైనార్టీలు, నిరుద్యోగులు అందరు, సిద్ధంగా ఉన్నారని గుర్తువుంచుకోండి, ఈరోజు రాష్ట్రములో తుక్లాక్ పాలన కొనసాగుతుంది, రాష్ట్ర ముఖ్యమంత్రి, 50వేల ఉద్యోగాలు,ఇస్తాం అంటాడు, మంత్రులు కు ఎన్ని ఖాళీలు ఉన్నాయో తెలియదు, పైగా, వాళ్ళు ఇష్టారీతిగా మాట్లాడుతున్నారు, నిన్న మంత్రి నిరంజన్ రెడ్డి, నిరుద్యోగులకు, ఉద్యోగాలు లేవు,వాళ్ళు, హమాలీ పని చేసుకోవాలని, ఒక మంత్రి చెప్పటం, వాళ్ళ దిగజారుడు తనాన్నికి నిదర్శనం, ఇప్పటికైనా, మంత్రులు, వాళ్ళ మాట్లాడే, తీరు మార్చుకొని, నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని, బీజేపీ మధిర పట్టణ కమిటీ తరుపున డిమెండ్ చేస్తున్నాం, ఈకార్యక్రమములో బీజేపీ పట్టణ అధ్యక్షుడు, పాపట్ల రమేష్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, చిలువేరు సాంబశివరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కుంచం కృష్ణారావు, బీజేపీ జిల్లా నాయకులు, రామిశెట్టి నాగేశ్వరావు, సోమేశ్వరావు, కోనా నరసింహారావు,

## ముందస్తుగా అరెస్టు అయిన కాంగ్రెస్ నాయకులు



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన : ఉదయమే కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసిన బాలాపూర్ పోలీసులు. బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి కాంగ్రెస్ నేతలు టీ పీసీసీ అధ్యక్షుల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు పెట్రోల్, డిజిల్, వంట గ్యాస్ ధరలు తగ్గించాలని పెట్రోల్ బంక్ దగ్గర నిరసనకు వెళ్తారున్న ముందస్తుగా పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలను అరెస్టు చేశారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శులు వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్యకర్తలు కార్పొరేషన్ కార్పొరేటర్లు బండారి మనోహర్, కార్యకర్తలను అరెస్టు చేసే బాలాపూర్ పిఎస్ లో కూర్చోబెట్టారు.

## ఘనంగా త్రిశక్తి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన



మెట్ పల్లి, జూలై 16 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని త్రిశక్తి దేవాలయంలో ఉత్సవ విగ్రహాల ప్రతిష్ఠాపన మహెూత్సవం శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, హంపి విరుపాక్ష విద్యారణ్య భారతి స్వామిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భగవత్ ప్రార్థన, మహా గణపతి పూజ, హెూమాలు, యంత్ర అభిషేకం, గజస్తంభ ప్రతిష్టాపన జరిపారు. ఈ సందర్భంగా విద్యారణ్య భారతి స్వామి ఆధ్యాత్మిక ప్రవచనాలను చేశారు. ప్రతి ఒక్కరూ హైందవ సాంప్రదాయం పాటించాలని అన్నారు. ఎన్నో జన్మల పుణ్య ఫలం ఈ మానవ జన్మ అని, భక్తి మార్గంతో సార్థకం చేసుకోవాలని కోరారు. భగవంతున్ని ఎల్లప్పుడూ నమ్మితే సకల సంతోషాలు సౌభాగ్యాలు అందుతాయన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రణవేని సుజాత సత్యనారాయణ, నాయకులు ద్యావనపల్లి రాజారాం, భానుమూర్తి, భాస్కర్, శ్రీనివాస్, నాగరాజు, ప్రసాద్, ప్రవీణ్, శ్యామ్ పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్



మేడిపల్లి, జూలై 16 (ప్రజాపాలన ప్రతినిధి) :వర్ష కాలాన్ని దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల కార్పొరేషన్ లోని 17వ డివిజన్లో పలు కాలనీల్లో కాలనీ వాసులతో కలిసి డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్ పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని వరద ముంపు ప్రాంతాలలో మున్సిపల్ సిబ్బందిని అప్రమత్తం చేశామని తెలిపారు. వరద నీటి వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరద నివారణ చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మేయర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు




బాలాపూర్: (ప్రతినిధి) ప్రజా పాలన : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్, డీజిల్ , వంటగ్యాస్ పెరిగిన వాట్టి గురించి కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలతో కలిసి టీ పిసిసి అధ్యక్ష పిలుపుమేరకు పెట్రోల్ బంకుల దగ్గర ధర్నాకు ముందస్తుగా పలువురు నాయకులను ఇంటి దగ్గర కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి మీర్ పేట పోలీస్ స్టేషన్ లో కూర్చోపెట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ......నిరుపేదలకు నిత్యావసరాలలో ఉపయోగపడే వాటిపై ధరలు తగ్గించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆవేదన అర్థం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీరు పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి, బోయిపల్లి గోవర్ధన్ రెడ్డి, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, కార్పొరేటర్ భర్త చల్లా బాల్ రెడ్డి, శ్రీశైలం, కాంగ్రెస్ కార్యకర్తలు ఇతరులను అరెస్టు చేశారు.

# నియోజకవర్గంలోని పలు డివిజన్లలో సందర్శించిన మంత్రి



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజాపాలన : ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలతో జలమయం అయిన ప్రాంతాలను విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పలు డివిజన్లలో సందర్శించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పెట్ కార్పొరేషన్, జల్ పల్లి మునిసిపాలిటీ ల పరిధిలో పర్యటించి స్థానిక ప్రజల తో మాట్లాడారు. వర్షాల వల్ల తలెత్తె సమస్యలను గుర్తించి,అప్రమత్తంగా ఉండాలని అధికారులను ముందుగానే ఆదేశించినట్లు తెలిపారు. కుండపోతగా కురిసిన వర్షం తో పలు కాలనీల్లో దిగు ప్రాంతాలలో అక్కడున్న ఇళ్లలో నీరు చేరటం తో వారికి అండగా ఉంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులకు,అధికారులకు మంత్రి సూచించారు. కార్పొరేషన్ లు,మునిసిపాలిటీ లలో అత్యవసర సేవల కోసం 24 గంటలు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. వివిధ చెరువులు,నాళాల వద్ద వరద నీరు సాఫీగా పోయేలా చెత్త చెదారం తొలిగించాలని మునిసిపల్ అధికారులకు ఆదేశించారు. నిల్చిన నీటిని తొలిగించటం తో పాటు,అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు. మీర్ పెట్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్,మిథుల నగర్,సత్యసాయి కాలనీ, ఎన్ఎల్ఎన్ఆర్ కాలనీ,శ్రీధర్ కాలనీ తదితర ప్రాంతాల్లో మంత్రి పర్యటించారు. జల్ పల్లి మునిసిపాలిటీ లోని ఉస్మాన్ నగర్ లో కూడా మంత్రి సందర్శించారు. బురన్ ఖాన్ చెరువు కు సంభందించి వెంకటాపూర్ తూము వద్ద రాళు ్ల,చెత్తను తొలగించాలని కమిషనర్ కు ఆదేశించారు.ప్రజలు పలు [illegible] తీసుకోవాలని,పాత,శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉండవద్దని, పలు అధికారుల సూచనలు పాటించాలని అన్నారు..మీర్ పెట్ కార్పొరేషన్ పరిధిలో 24 గంటలు పని చేసే కంట్రోల్ రూమ్ నెంబర్ కు సంప్రదించాలని మంత్రి కోరారు.అవసరం ఉంటే సహాయక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జల్ పల్లి మునిసిపాలిటీ పరిధిలో కూడా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ సుమన్ రావు, డీ. ఇ గోపీనాథ్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, కార్పొరేషన్ మేయర్ దుర్గ దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మీర్ పేట పోలీస్ సిబ్బంది, కార్పొరేషన్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు టిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పడిన రోడ్లు.. పట్టించుకోని అధికారులు

హైదరాబాద్, ముషీరాబాద్, జులై 16, ప్రజాపాలన ప్రతినిధి:ముషీరాబాద్ ఏరియాలో రద్దీగా ఉండేటువంటి ప్రదేశం గంగపుత్ర కాలనీ ఇక్కడ హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ మొత్తం ప్రాంతాల వారీగా చేపల పంపకం ఎగుమతి మరియు దిగుమతులు ఈ ప్రాంతం నుండే రవాణా జరుగుతది, మరియు పార్థి బుధవారం రోజున కూరగాయల సంత దాదాపుగా ఒక మైలు దూరం పొడవునా రద్దీ గా మార్కెట్ లావాదేవీలు జరుగుతాయి, ప్రస్తుత కరోనా మహమ్మారి వలన అన్ని ప్రాంతాలు కూడా మూతపడి ఉన్నాయ్ కానీ, ఈ యొక్క గంగపుత్ర కాలొనీ నుండి పార్శిగుట్ట వైపు వెళ్లే బస్సు మరియు ఇతర రోడ్డు మార్గం మరమ్మతులకై తగిన శ్రద్ధ జాగ్రత్తలు వహించక ఆ యొక్క రోడ్డు పనులు గత రెండు వారాలుగా నిలిచిపోయినాయి మరియు ఇదేక్రమంలో త్రాగు నీటి సరఫరా, ఇతర పనులకు ఉపయోగించుకునే నీటి సరఫరాలు మురుగు నీటితో కలుషితమై ప్రవహిస్తున్నది. కాలనీ వాసులంతా కూడా దుర్గంధంతో కనీసం అత్యవసరాలకు కూడా బైటకు వెళ్లే పరిస్థితి లేదు అందువల్ల ప్రజలకు నిత్యావసర సరుకులకు గాను కూరగాయల సంత చుట్టుప్రక్కల ప్రాంతాల వారికీ గాను చాలా ఇ బ్బందులు ఏర్పడి అధిక ధరలు కూడా పెరిగినాయి,దీనికి తోడుగా భారీగా వర్షాలు రావడం వలన ఇంకా ఇబ్బందులుఎక్కువైనాయి.కావున ప్రజల ఇబ్బందులను వివిధ శాఖల అధికారులు గుర్తించి రోడ్డు మరమ్మతులు మరియు త్రాగునీటి సరఫరా అధికారులు మున్సిపల్ వారు కూడా త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు వివిధ కాలనీ వాసులుకు సహకరించాలని కోరారు.

## ధరల నియంత్రణ పాటించాలి



వికారాబాద్ జూలై 16 ప్రజాపాలన బ్యూరో : [illegible] నియంత్రించి సామాన్యుల బతుకులు బాగు చేయాలని యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రము నుండి ఛలో రాజ్ భవన్ కార్యక్రమానికి వెళ్తున్న కార్యకర్తలు వికారాబాద్ కాంగ్రెస్ పట్టణ అధికార ప్రతినిధి చాపల శ్రీనివాస్ ముదిరాజ్, వెంకట్ రెడ్డి, జొన్నల రవిశంకర్, అబ్దుల్ రజాఖ్, సీనియర్ నాయకుడు మల్లికార్జున్ గౌడ్ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అధర్మమని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజు రోజుకు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరుగుతుంటే నిత్యావసరాలపై పెను భారమవుతుందని పేర్కొన్నారు. సామాన్య జనజీవితాల నడ్డి విరిచే విధంగా ధరలు ఉండరాదని హితవు పలికారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రజల ఆర్థిక స్థితి గతులతో చెలగాటం మంచిది కాదని అన్నారు. నియంతృత్వ పోకడలతో పరిపాలన కొనసాగిస్తే పతనమవ్వడం ఖాయమని జోస్యం చెప్పారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల హక్కులను కాలరాయొద్దని తెలిపారు. రోజువారీ కూలీ పనులు చేసుకొని బతికే బతుకులను అణగదొక్కరాదని పేర్కొన్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రి ని బర్తరఫ్ చేయాలి

**టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోల్కర్ సాయిరాం**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 16(ప్రజాపాలన) : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాగర్ కర్నూల్ లో జరిగిన సమావేశంలో నిరుద్యోగుల పై వాక్యాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టిఎన్ఎస్ఎఫ్ ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు హెూల్కర్ సాయిరాం డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు ఇవ్వలేమని, యాసంగి లో వానాకాలం పంటలు ప్రతిసారి రెండు నెలల పాటు కొనుగోలు కేంద్రాల వద్ద హమాలి పని పుష్కలంగా దొరుకుతుందనడం సిగ్గుచేటన్నారు. ఇంతకంటే మంచి పని ఎక్కడ దొరుకుతుందని అవహేళన చేయడం ప్రతి తెలంగాణ పౌరుడిని అవమానించినట్టే నని అన్నారు.. టిఆర్ఎస్ మేనిఫెస్టో లో సీఎం కేసీఆర్ లక్ష ఉద్యోగాల భర్తీ చేస్తానని అన్నవి, ఆ ఉద్యోగాలు ఇవేనా అని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల మీద ఏర్పడ్డ తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష ఉద్యోగాలు నోటిఫికేషన్ విడుదల చేయాలని టిఎన్ఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు.

## రజకులు ఉచిత విద్యుత్ ను సద్వినియోగం చేసుకోవాలి



పరిగి,16 జూలై ప్రజా పలన ప్రతినిధి : ఉచిత విద్యుత్ పథకం కింద సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఉచిత కరెంట్ 250 యూనిట్లు ను ఈ పథకంలో దరఖాస్తులు చేసుకున్నన వాళ్లు ఆన్లైన్లో ఏవైనా తప్పులు ఉంటే సరి చేసుకోవడానికి ఎడిట్ ఆప్షన్ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని ,తెలంగాణ రజక సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## అక్రమ అరెస్టులు చేసినా ప్రజా సమస్యలపై పోరాడుతాం

**- కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి**



సిద్దిపేట(ప్రజాపాలన ప్రతినిధి) :సీఎం కేసీఆర్ పోలీసుల చేత ఎన్ని అక్రమ అరెస్టులు చేయించినా భయపడే ప్రసక్తే లేదని ప్రజా సమస్యలపై ఎంతవరకైనా పోరాడతామని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ లు స్పష్టం చేశారు. శుక్రవారం, సిద్దిపేటలో టీపీసీసీ ఇచ్చిన చలో రాజ్ భవన్ పిలుపులో భాగంగా సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి, పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ లు మాట్లాడుతూ ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ దిశగా ప్రజల్లోకి ముందుకెళ్ళి సమస్యలపై పోరాటం చేసి వారికి వివరించాలని నాయకులను, కార్యకర్తలకు సూచించారు. నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో పాటు పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయని వాటిపై వచ్చే ఆదాయపు పన్నును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకొని ప్రజల జీవితాలతో ఆటలాడుతున్నారని మండిపడ్డారు. ఒకపక్క కరోనా విలయతాండవం చేస్తుంటే, మరోపక్క ధరలు తారస్థాయికి చేరడంతో ప్రజలకు పెనుభారంగా మారిందన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరల వల్ల వ్యవసాయ రంగం కుదేలవుతోందని, సామాన్య మధ్యతరగతి కుటుంబాలు జీవించే పరిస్థితి కనపడటం లేదన్నారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, పెంచిన పెట్రోల్, డీజిల్, నిత్యావసరాల ధరలు తగ్గే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటాలు చేస్తూనే ఉంటుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోపిడీ చేసుకోవడం మానుకొని ప్రజా సమస్యలపై సంక్షేమంపై దృష్టి సారించాలని తెలిపారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నీ పోరాటం చేసిందని ప్రభుత్వం దిగి వచ్చే వరకు ఉద్యమాల ఆపమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయని యాదగిరి. వంటేరు నరేందర్. శ్రీనివాస్ రెడ్డి.సయేద్ అతీక్. ప్యాయజ్. సల్మాన్.గాయసుద్దీన్. జాబి. తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రి లో ఔట్సోరిసింగ్ ఉద్యోగుల వెయిటేజీ ఆందోళన

ముషీరాబాద్, హైదరాబాద్, జులై 16, ప్రజాపాలన ప్రతినిధి:ప్రముఖ భారత దేశంలోనే కోవిడ్ -19 మహమ్మారి ని అతి దగ్గర ఉండి ప్రజలకు రోగులకు సేవ చేస్తున్నటువంటి నర్సులు, తమ ప్రాణాలు పోతే పోవచ్చు అని తెలిసి కూడా కోవిడ్ -19 ఎదుర్కొంది ప్రపంచంలో మానవ ప్రాణ హానికే వణుకు పుట్టించి ప్రాణాలు తీసే ముట్టుకోకుండా పెట్టుకోకుండా దాపురించిన కరోనా వ్యాధి ని ఎదుర్కొని రాష్ట్రములోనే కాకుండా యావత్ దేశంలో ధైర్యంగా మంచి సేవలందించిన ఒప్పంద నర్సు ఉద్యోగులకు అతున్నంత న్యాయస్థానం హైకోర్టు హైదరాబాద్ వారు నుర్సుఉద్యోగులకు 20% వివిధ దశలవారీగా అనుభవం, వయస్సు మరియు ఒకే ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందించారు.

## ఫారెస్ట్ అధికారుల దాడులు



జన్నారం జూలై 16 ప్రజా పాలన ప్రతినిధి మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో నీ పలు ఇళ్లలో తనిఖీలు నిర్వహించి కలపను పట్టుకున్నట్లు ఎఫ్ డి వో జి మాధవరావు తెలిపారు పోతుగంటి సతీష్ గౌడు ఇంటిలో ఆరు దొంగలు మరియు చింతల శేఖర్ ఇంటిలో 28 టేకు మొక్కలను స్వాధీనపరచుకొని రేంజ్ కు తరలించినట్లు ఎఫ్ డి వో తెలిపారు, స్వాధీనపరుచుకున్న కల్ప విలువ రూపాయలు 50000 ఉంటుందని ఈ కార్యక్రమంలో జన్నారం రేంజ్ అధికారి హాఫీజ్ డి ఆర్ ఓ ప్రకాష్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది నారాయణ తదితరులు పాల్గొన్నారు,,

## జామా మసీదు నూతన కమిటీ ఎన్నిక



జన్నారం , జూలై 16 , ప్రజా పాలన ప్రతినిధి జన్నారం జామా మసీదు నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా ఎండి సిరాజుద్దీన్ ఉపాధ్యక్షులుగా ఎండి మినీ ఫాం ఉద్దీన్ ప్రధాన కార్యదర్శిగా వసీం పటేల్ సలహాదారులుగా ఎండి ముఖము దీన్ ఎం ఏ ఖాదర్ సర్దార్ ఖాన్ అంకుష్ సాధు పాషా తదితరులను అనుకున్నట్లు అధ్యక్షులు తెలిపారు

## నూతనంగా విగ్రహాల ప్రతిష్టాపన



జన్నారం జూలై 16 ప్రజా పాలన ప్రతినిధి మండలంలోని చింతగూడ గ్రామంలో గల శ్రీ లక్ష్మీ దేవి ఆలయంలో శుక్రవారం నూతనంగా 5 విగ్రహాలను ప్రతిష్టించారు, విగ్రహాలను ఎడ్లబండ్ల లో పెట్టి ఊరంతా ఊరేగించే లక్ష్మీదేవి ఆలయంలో ప్రతిష్టించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరే శిరీష్ వైస్ ఎంపీపీ సుతారి వినయ్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు,


ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టివిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## మున్సిపల్ సిబ్బందికి రైన్ కోట్లు, బ్లాంకెట్ లు పంపిణీ



మేడిపల్లి, జూలై16 (ప్రజాపాలన ప్రతినిధి) :వర్ష కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందికి స్థానిక కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ రైన్ కోట్లు, బ్లాంకెట్ లు ఎల్ఈడి బల్బులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రమ్య సతీష్ గౌడ్ మాట్లాడుతూ వర్షాకాలంలో లోతట్టు ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వర్ష కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ సిబ్బందిని లోతట్టు ప్రాంతాల వద్ద అప్రమత్తం చేశామని తెలిపారు.

## సేవాహి అభియాన్‌లో కరోనాతో చనిపోయిన వ్యక్తికి అంత్యక్రియలు



ఇబ్రహీంపట్నం, జూలై 16 (ప్రజాపాలన ప్రతినిధి ):మండలంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవహి సంఘటన అభియాన్ లో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం బావపూర్ గ్రామంలో దడుగు నర్సయ్య,34, సంవత్సరాలు భాగ్యనగర్ ప్రైవేట్ హాస్పిటల్ లో కరోనా చికిత్స పొందుతూ చనిపోయారు,జగిత్యాల జిల్లా సేవప్రముఖ్ ఆకు రాజేందర్ ఇచ్చిన సమాచారం మేరకు ఇబ్రహీంపట్నం మండల బీజేపీ ఉపాధ్యక్షులు ఉడుత రాజు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకర్తలు పుప్పాల వెంకటేష్,గోనెటి రమేష్, అలిశెట్టి గంగాధర్ లు కరోన నియమాలను పాటిస్తూ, హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు.

## ప్రభుత్వాల నిరంకుశ పాలనకు తగిన గుణపాఠం చెప్తాం

**మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్**




పరిగి16 జూలై ప్రజాపాలన ప్రతినిది : రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ బయలుదేరమని అనుకున్న సమయంలో అర్ధరాత్రి నుండి పూడూరు మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ ని ఇంటిదగ్గర పోలీసుల బందోబస్తు చేసి ఉదయం 6 గంటలకు ఎస్సై శ్రీశైలం సమక్షంలో అరెస్టు చేసి చంగముల్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ అరెస్టులు అక్రమాలు ఉద్యమాలను ఆపలేరని ఖచ్చితంగా ప్రజల తరఫున ఉండి కాంగ్రెస్ పార్టీ పోరాడుతూ ,ఈ కేంద్ర రాష్ట్ర బిజెపి టిఆర్ఎస్ ,ప్రభుత్వాల నిరంకుశ పాలనకు తగిన గుణపాఠం చెబుతామని మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతర%శీ% ఆయన వర్ధిల్లాలి రామ్మోహన్ రెడ్డి నాయకత్వం,,నశించాలి ఈ ప్రజా వ్యతిరేక విధానాల బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వం అని నినాదాలు చేశారు.

## బౌద్ధం - సోషలిజం

# సోషలిజం అంటే ఏమిటి?



- బి ఎస్ రాములు
సెల్: 8331966987

(పదకొండవ భాగం)

**మార్క్స్ ఆర్థికవాద సోషలిజం:**

మార్క్స్ వంటి కొందరు అర్థశాస్త్రానికి అనువుగా సామాజిక శాస్త్రాన్ని, రాజ్యాన్ని సోషలిజం నమూనాలను చర్చించారు. కాని యూరపులో చాలా మంది సామాజిక శాస్త్రానికి అనువుగా అర్థశాస్త్రాన్ని రాజ్యాన్ని, సోషలిజం నమూనాలను చర్చించారు. కమ్యూనిస్టులు, నక్సలైట్లు ఆర్థికవాదంలో కూరుకుపోయారని ఇటీవల విమర్శ పెరిగింది. ప్రశాంతమైన, సాధారణ పరిస్థితుల్లో మార్క్సిజం చెప్పే విప్లవాలు ఆర్థికవాదంగానే కుదించుకుపోతాయి. రష్యా, చైనా విప్లవాలు జాతీయ విప్లవాలు. వాటికి మార్క్సిజానికి గల సంబంధం భగవద్గీతకు మన జాతీయోద్యమానికి గల సంబంధం వంటిదే. ఈ దేశ స్వాతంత్రం కోసం ఎందరో యువకులు భగవద్గీత స్ఫూర్తితో ఉరికంబాలు ఎక్కారు మరి!

మార్క్సిజాన్ని ఆచరిస్తేనే సోషలిస్టు విప్లవాలు వస్తాయని అంటుంది మార్క్సిజం. కాగా యిందుకు విరుద్ధంగా నిన్ను నీవు తెల్సుకో, యీ ప్రపంచాన్ని తెలుసుకో, ఎవరో చెప్పారని నమ్మకు. సత్యం అని నీకు నీవు రుజువు చేసికొన్నాకే నమ్ము అని చెప్పాడు బుద్ధుడు. బౌద్ధ సోషలిజానికి మార్క్స్ సోషలిజానికి యీ తేడా ఉంది. ఈ తేడా పార్టీ నిర్మాణ సూత్రాలలో, ప్రాపంచిక దృక్పథంలో, సామాజిక ఆచరణలో, వ్యవస్థ నిర్మాణంలో ప్రతిఫలిస్తుంది.

**మరోసారి గుర్తు చేసుకుందాం:**

బౌద్ధ సోషలిజం, మార్క్సిజం సోషలిజం రెండూ గతితర్కం (చలనతత్వం) మీదే ఆధారపడ్డాయి. బౌద్ధం ప్రతీత్య సముత్పాద అనే దృష్టితో పరస్పర సంబంధాలను అన్నిటినీ పరిగణనలోకి తీసుకుంటుంది. మార్క్స్, ఎంగెల్స్‌లు మహోన్నత మానవులుగా, నూతన మానవ సమాజ నిర్మాణాన్ని అపేక్షించి నప్పటికీ వైరుధ్యంలో వుండే ఐక్యత ఘర్షణల్లో మార్క్సిజం ఘర్షణ ప్రాథమికం అంటుంది. బౌద్ధం ఐక్యత ప్రాథమికం అంటుంది. నేను వైరుధ్యంలో సంబంధం ప్రాథమికం అంటున్నాను. బుద్ధుడు బలప్రయోగం వద్దనలేదు గానీ, దీన్నే పునాది చేసుకోకూడదు అని అన్నాడు. బహుజన సమ్మతి ద్వారా మార్పు తేవాలన్నాడు. అందువల్ల బౌద్ధంలో బుద్ధికి ప్రాధాన్యత ఎక్కువ. మార్క్సిజంలో ఘర్షణ ప్రాథమికమై బలప్రయోగమే నిర్ణాయక అంశమైంది. బుద్ధుడు ప్రేమ ద్వారా, ప్రజల్ని ప్రేమించడం ద్వారా గెలుచుకోవాలన్నాడు. శత్రువును కూడా ప్రేమ ద్వారా, సత్యం ద్వారా గెలవాలన్నాడు. మార్క్సిజం శత్రువులను ద్వేషించడంలో ఐకమత్యం సాధించడం ద్వారా ప్రజల్లో ఐకమత్యం సాధిస్తుంది. తద్వారా శత్రువు ఓడిపోగానే ఐక్యత పునాది అదృశ్యమై ప్రజల మధ్య ఐకమత్యం విచ్ఛిన్నం అవుతుంది.

మార్క్సిజం త్యాగం ద్వారా ప్రజల హృదయాలను గెలుచుకుంటుంది. బౌద్ధం త్యాగంతోపాటు, వైద్య, విద్య జ్ఞాన, తదితర రంగాల్లో సేవ ద్వారా జ్ఞానాన్ని అందించడం ద్వారా ప్రజల హృదయాలను గెలుచుకుంటుంది. మార్క్సియ సోషలిజం రాజ్యాధికారం మీద ఆధారపడుతుంది. బౌద్ధ సోషలిజం మనిషి మీద ఆధారపడుతుంది. రాజ్యాధికారం మీద ఆధారపడుతూనే రాజ్యం అదృశ్యం కావాలంటుంది. మార్క్సిజం. రాజ్యం అదృశ్యం కావాలంటే మనిషి మీద ఆధారపడే సోషలిజం అవసరం. బౌద్ధ సోషలిజం మనిషిమీద ఆధారపడుతుంది. తద్వారా బౌద్ధ సోషలిజం జీవితంలో రాజ్యం అదృశ్యమయ్యే విధంగా జీవితాన్ని, సమాజాన్ని, సంస్కృతిని ప్రాపంచిక దృక్పథాన్ని నిర్మిస్తుంది. అందువల్ల మార్క్సిజం, సోషలిజం - బౌద్ధ సోషలిజంలో చేరి కలిసిపోవడం ద్వారా రాజ్యం అదృశ్యమయ్యే నూతన సమాజం, సామాజిక సంబంధాలు, సంస్కృతి ఉత్పన్నమవుతాయి. ఇలా బౌద్ధ సోషలిజాన్ని నేటి స్థితిగతులకు అనువుగా అభివృద్ధి చెందిన అంబేద్కరిజం ప్రపంచ సోషలిస్టు నిర్మాణానికి సంబంధించినది. అంబేద్కరిజం బహుళపార్టీ ప్రజాస్వామ్య వ్యవస్థలో సాధించే సోషలిజం. భారతరాజ్యాంగంలో ఇట్టి ఛాయలను స్పష్టంగనే గమనించవచ్చు. భారతరాజ్యాంగం సెక్యులర్ సోషలిస్టు రాజ్యాంగంగా రూపుదిద్దుకోవడానికి యూరప్ సోషలిస్టు విప్లవాల ప్రభావంతోపాటు భారతీయ మూలాలు, బౌద్ధం చరిత్ర పరిణామాలు ప్రధాన భూమికగా పనిచేశాయి.

బుద్ధుడు, అంబేద్కర్ ఇచ్చిన వెలుగులో మార్క్సిజంలో మహిళావాదం, బహుజన వాదం కలుపుకొని అంతర్గత వలసవాదాన్ని నిర్మూలిస్తూ సాగేది నిజమైన అత్యాధునిక ప్రజాస్వామ్యం సోషలిజమవుతుంది. దీన్నే మేము 1992లో సమస్థ, వర్ణ, వర్గ, కుల, లింగ, జాతి, మత, ప్రాంత, దేశ, భాష, వివక్షతలకి, అసమానతలకి వ్యతిరేకంగా 'దళిత రచయితల కళాకారుల మేధావుల ఐక్య వేదిక' కృషి చేస్తుందని పేర్కొనడం జరిగింది.

### బౌద్ధ ధర్మ స్వీకారం సందర్భంగా డా॥ బి.ఆర్. అంబేద్కర్ చేయించిన 22 ప్రతిజ్ఞలు

**1956** అక్టోబరు 14వ తేదీన బౌద్ధధర్మ స్వీకారం సందర్భంగా డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారిచే ఇవ్వబడిన 22 ప్రతిజ్ఞలు ఈ ప్రమాణాలు చేసి బి.ఆర్. అంబేద్కర్ వీటిని ఆచరించేవారు నిజమైన బౌద్ధులు అని అభిప్రాయం. అంబేద్కర్ జయంతి, వర్ధంతి సందర్భంగా జరిగే సభలలో తప్పకుండా ఈ ప్రతిజ్ఞలు చదివి వినిపించడం, సభికులతో ప్రతిజ్ఞలు చేయించడం ఒక అలవాటుగా మార్చాలి. అప్పుడే అంబేద్కర్ దశాబ్దాల అధ్యయనం, సారాంశం, హిందూ ధర్మం పట్ల అభిప్రాయాలు తెలుస్తాయి. అంబేద్కర్ క్రైస్తవం, ఇస్లాం మతాలు స్వీకరించకుండా, బౌద్ధం స్వీకరించడంలో ఒక విజ్ఞత ఉంది. ఇస్లాం గనుక స్వీకరించి ఉంటే, ఈనాడు ఈ బ్రాహ్మణీయ, మనుధర్మ హిందూ మతతత్వాలు ఎక్కడ ఉండేవారో... కానీ ఇవాళ బౌద్ధం స్వీకరించినందుకు గాను తక్కువ అంచనా వేస్తున్నారు. రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్నారు. అంబేద్కర్ ఇచ్చిన ఈ ప్రతిజ్ఞలను రిజర్వేషన్లు కోరేవారంతా చేస్తే ఒక గొప్ప మార్పు సంభవిస్తుంది. భారతదేశంలో తిరిగి విజ్ఞానయుగం, జ్ఞానయుగం, బౌద్ధ యుగం ప్రారంభమవుతుంది.

1. నేను బ్రహ్మ, విష్ణువులను దేవుళ్ళుగా భావించను. వారికి పూజలు చేయను.
2. నేను రాముణ్ణి, కృష్ణుణ్ణి, ఈశ్వరు(దేవుడు)నిగా భావించను. వారికి పూజలు చేయను.
3. నేను గౌరి, గణపతి మొదలగు హిందూమతం యొక్క ఏ దేవీ, దేవతలను అంగీకరించను. వారికి పూజలు చేయను.
4. ఈశ్వరుడు అవతారాలెత్తాడనే దానిని నేను విశ్వసించను.
5. బుద్ధ భగవానుడు విష్ణువు యొక్క అవతారం అనేది అబద్దమని, అది మూర్ఖపు ప్రచారంగా నేను భావిస్తున్నాను.
6. నేను శ్రాద్ధాలు పెట్టను, పిండదానాలు చేయను.
7. నేను బౌద్ధ ధర్మానికి విరుద్ధమగు ఏ విధమైన పనులను ఆచరించను.
8. నేను ఏ కార్యాలను బ్రాహ్మణులచే జరిపించను.
9. సర్వమానవ మాత్రులు సమానమని భావిస్తాను.
10. నేను సమతను స్థాపించుటకు ప్రయతిస్తాను.
11. నేను బుద్ధ భగవానుని ద్వారా చెప్పబడిన ఆర్య అష్టాంగిక మార్గాన్ని అవలంబిస్తాను.
12. నేను బుద్ధ భగవానుడు (ద్వారా) పది పారమితాలను పాలిస్తాను.
13. నేను సర్వ ప్రాణుల యెడల దయాభావం కలిగి ఉంటాను.
14. నేను దొంగ పనులు చేయను.
15. నేను అబద్ధం చెప్పను.
16. నేను వ్యభిచారం చేయను.
17. నేను మద్యపానం చేయను.
18. బౌద్ధ ధర్మ త్రితత్వాలైన జ్ఞానం, శీలం మరియు కరుణలను సమన్వయ పరచి నేను నాజీవనాన్ని సాగిస్తాను.
19. మానవుల క్షేమానికి హానికరమై, మానవులను అసమానులుగాను, నీచులుగాను భావించే నా పురాతన హిందూ ధర్మాన్ని త్యజించి నేను బౌద్ధ ధర్మాన్ని స్వీకరిస్తున్నాను.
20. అది (బౌద్ధ ధర్మం) సద్ధర్మమని నేను భావిస్తాను.
21. ఈ రోజు నుంచి నాకో నూతన జీవితం లభించినట్లుగా నేను భావిస్తున్నాను.
22. ఇప్పటి నుండి నేను బుద్ధుని శిక్షానుసారంగా ప్రవర్తిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)

## జడ్పీటీసీ బుపతిగల మహిపాల్ అరెస్ట్‌పై కార్యకర్తల ఆగ్రహం



రంగా రెడ్డి జూలై 16 ప్రజాపాలన ప్రతినిధి : రంగా రెడ్డి జిల్లా ఇబ్రవీాంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సపల్ నుండి చలో రాజ్ భవన్ కార్యక్రమానికి వెళుతున్న ఇబ్రహీంపట్నం జడ్పీటీసీ బుపతిగల మహిపాల్ అరెస్ట చేయడంతో కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ రోజు చూస్తే పెంచిన పెట్రోల్, డీజిల్ , వంటగ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణా పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపునిచ్చిన ఛలో రాజ్ భవన్ కార్యక్రమానికి బయలుదేరిన జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ ఇబ్రహీంపట్నం జడ్పీటీసీ భూపతిగళ్ళ మహిపాల్ ని అరెస్ట్ చేసి అధిబాట్ల పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. మహిపాల్ తో పాటు అధిబాట్ల మున్సిపల్ అధ్యక్షులు గౌని బల్ రాజ్ గౌడ్ ని మరియు రజినీకాంత్ గౌడ్ ని సాయి బాబా గౌడ్ ని కూడా అరెస్ట్ చేయడం జరిగింది.

## చెరుకూరి మల్లేష్ మాల్ రెడ్డి సోదర్లపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోం



రంగా రెడ్డి, జూలై 16 ప్రజాపాలన ప్రతినిధి : చెరుకూరి మల్లేష్ మాల్ రెడ్డి సోదర్లపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోవం కొండ్రు ప్రవీణ.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొండ్రు ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ మాల్ రెడ్డి సోదరుల మీద చేసిన ఆరోపణలు ఖండిస్తూ. ఎల్ బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వర్గీయులు ఆరోపిస్తున్నా మాటలను తప్పుడు మాటలు అని, ఏంతో మంది నాయకులను తయారు చేసిన ఘనత మాల్ రెడ్డి సోదరులకు ఉందని కాంగ్రెస్ పార్టీ ని కార్యకర్తల ను వాడుకున్నా నువ్వు పార్టీకి నమ్మక ద్రోహం చేసిన, కాంగ్రెస్ పార్టీ పుణ్యం తో గెలిచి తల్లి పాలు తాగి రొమ్ము గుడినట్లు 35 కోట్లకు అమ్ముడు పోయిన చరిత్ర నిది. పార్టీలో ఉంటూ ఎంతోమంది ఎస్సి, ఎస్టీ, బిసి నాయకులకు పెద్ద దిక్కుగా ఉన్న మాల్ రెడ్డి సోదరుల పట్ల ఎవరైనా తప్పుడు కూతలు కూస్తే ఊరుకోము అన్నారు. ఈకార్యక్రమంలో పండాలా శివాగౌడ్, సోప్పరి రవికుమార్, మాదల శివ, బొక్క జంగారెడ్డి పాల్గొన్నారు.

## దేవాలయలలో దొంగతనాలు జరుగుతున్నా..... పట్టించుకోని ప్రభుత్వం



బాలాపూర్: (ప్రతినిధి) ప్రజాపాలన న్యూస్ : అల్మాస్గూడ లోని శ్రీ పోచమ్మ దేవాలయంలో దొంగతనాలుఆలయాలు, గోసంరక్షులపై పథకం ప్రకారమే దాడులు జరుగుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 5వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ కార్పొరేషన్ ఉపాధ్యక్షులు శివారెడ్డి సమక్షంలో శ్రీ పోచమ్మ టెంపుల్ లలో జరిగిన సంఘటనను సందర్శించడానికి కార్పొరేషన్ అధ్యక్షులతో పాటు బిజెపి కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీ రాములు యాదవ్ సందర్శించి, పోచమ్మ టెంపుల్ పూజారిని అదేవిధంగా స్థానికులు అడిగి తెలుసుకొని వీడియో చూసారు. అనంతరం శ్రీ రాములు యాదవ్ మాట్లాడుతూ..... హైదవ సమాజం, హిందూ సంస్కృతి మీద దాడి చేసేందుకు కొన్ని అల్లరి మూకలు దేవాలయాలను టార్గెట్ చేస్తున్నాయని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బడంగ్ పేట కార్పొరేషన్ అల్మాస్ గూడ 5 డివిజన్ లో ఉన్న శ్రీ పోచమ్మ ఆలయంలో అమ్మవారి బంగారు నగలు, కైకర్యాల వెండి సామగ్రిని ఎత్తుకెళ్లినట్లు స్థానికులతో, ఆలయ పూజారి సీసీ కెమెరాల వైర్లను కట్ చేసి దొంగతనానికి పాల్పడినట్లు చెప్పారని అన్నారు. హిందూ సంప్రదాయాలపై కావాలనే కొందరు దాడులకు పాల్పడుతున్నారని ఆన్నారు. గోసంరక్షణ కోసం ఉద్యమిస్తున్న వారిపై దాడులు, గుళ్లల్లో దొంగతనాలు జరుగుతున్నా... ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. భవిష్యత్ లో బీజేపీ అధికారంలోకి రాగానే హిందూ సంప్రదాయాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు అందెల శ్రీరాములు యాదవ్. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేటర్లు పద్మా ఐలయ్య యాదవ్, రామిడి మాధురి వీరకర్ణారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు రామిడి శూరకర్ణారెడ్డి, జంగారెడ్డి, శివరామిరెడ్డి, పాండు, దేవేందర్ రెడ్డి, సైదులు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, అడికె రవితేజ, వినయ్ యాదవ్ సహా బీజేపీ , స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఈ ఎస్ సి ఐ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా కిలారి సుధాకర్ నియామకం



హైదరాబాద్(ప్రజాపాలన) :ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ యూనియన్ గచ్చిబౌలి అధ్యక్షునిగా కిలారి సుధాకర్ నియమితులయ్యారు. గురువారం ఎంప్లాయిన్ యూనియన్ ఏ జి ఎం కార్యక్రమాన్ని పురస్కరించుకుని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా కె.రఘువీరారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి నర్సింహ,కోశాధికారిగా బి దుర్గాప్రసాద్ ను,జాయింట్ సెక్రటరీ గా జే గోపాల కృష్ణ నుఎన్నుకొన్నారు.ఎన్నుకోబడిన నూతన సభ్యులకు జి నాగమల్లేశ్వర రావు,శ్రీమతి వై పద్మావతి,టి యెల్లయ్య,జి రామ మూర్తి,యూనియను సబ్యులు మరియువిశ్రాంత సభ్యులు జొన్నల మాధవరావు తదితరులు అభినందనలు తెలియజేసారు.

## కాంగ్రెస్ నేత దండెం రాంరెడ్డి హౌస్ అరెస్ట్



రంగా రెడ్డి, జులై 16, ప్రజాపాలన ప్రతినిధి:పెరుగుతున్న ఇంధన ధరలను నిరసిస్తూ తెలంగాణ కాంగ్రెస్ చేపట్టిన ఛలో రాజ్ భవన్ కార్యక్రమం కొరకు ఇందిరా పార్కు వద్దకు బయలుదేరుతున్నా ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ, టి.పి.సి.సి కార్యదర్శి దండెం రాంరెడ్డి ని పోలీసులు తన ఇంటి వద్ద అడ్డుకొని అరెస్ట్ చేసి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అదేవిధంగా స్టేట్ కిసాన్ సెల్ జనరల్ సెక్రటరీ గుండ్ల వెంకట్ రెడ్డిని, గుర్రం శ్రీనివాస్ రెడ్డిని, గజ్జి భాస్కర్, తూర్కాయాంజల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ నక్క శివలింగం మరియు కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్ట్ చేయడం జరిగింది.ఈ అక్రమ అరెస్టులను ఉద్దేశించి దండెం రాంరెడ్డి మాట్లాడుతూ : ఖబడ్దార్ కెసిఆర్, నరేంద్ర మోదీ మీ అరెస్టులతో ప్రజాస్వామ్య స్ఫూర్తిని అడ్డుకోలేరు. ఇంధన ధరలు దిగివచ్చే వరకు సామాన్యుడికి న్యాయం జరిగే వరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల పోరాటం ఆగదు వెంటనే ఇంధన ధరలపై పన్నులు తగ్గించాలి అని డిమాండ్ చేశారు.

## మధిర పట్టణ కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



మధిర, జులై 16, ప్రజాపాలన ప్రతినిధి:పెట్రోల్,డీజిల్ ,గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా రాజభవన్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులను మధిర పట్టణ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీసుస్టేషన్ కు తరలించారు.మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా మధిర మండల %ంఏ% సెల్ అధ్యక్షుడుదారా బాలరాజుపట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షైక్ జహంగీర్,మున్సిపల్ కౌన్సిలర్లు కోన ధని కుమార్,మునుగోటి వెంకటేశ్వరరావు ఆవుల కిరణ్,అది మూలం శ్రీనివాసరావు, షైక్ గౌసుద్దీన్ ను అరెస్ట్ చేసి పోలీస్టేషన్ లో ఉంచారు.ఈ సందర్బంగా మిరియాల రమణ గుప్తామాట్లాడుతూ కెసీఆర్ పాలన రాచరికపు పాలను తలపిస్తుంది అని ప్రశ్నించే గొంతును నొక్కి వేయాలని చూస్తూ ఒక నియంత హిట్లర్ లా పాలన చేస్తున్నారని, ఇంకా ఎంతకాలము ఈ అరాచకాలు సాగవు కేసీఆర్ పాలనకు చరమగీతం పాడే సమయం వచ్చింది, పెంచిన పెట్రోల్,డీజిల్, గ్యాస్,నిత్యావసర సరుకుల ధరలతో మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారు, ప్రజల రక్తాన్ని పీల్చి కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నరు,ఇకనైనా ధరలు తగ్గించకపోతే ఈ అరెస్టులు మములను అపలేవు, ఆయిల్,నిత్యావసర సరుకుల భారం ప్రజల మీద పడకుండా కాంగ్రెస్ పార్టీ ఎటువంటి ఉద్యమాలు చేయటానికి అయిన సిద్ధంగా ఉంది అని అన్నారు.



# నేచురల్ స్టార్ "మాలిక్" ఎలా ఉందంటే..!




కరోనా నేపథ్యంలో థియేటర్లు మూతబడి ఉండటంతో సినిమాలన్నీ ఓటీటీ వేదికలలో రిలీజ్ అవుతున్నాయి. తెలుగులో ఇప్పుడు పెద్ద సినిమాలు ఓటీటీ బాట పడుతున్నాయి కానీ.. మలయాళ హిందీ భాషల్లో ఎప్పటి నుంచో క్రేజీ మూవీస్ డిజిటల్ రిలీజ్ చేసన్తా వస్తున్నారు. ఇప్పటికే 'సి యూ సూన్' 'ఇరుల్' 'జోజి' వంటి చిత్రాలను డైరెక్ట్ ఓటీటీ విధానంలో విడుదల చేసిన మలయాళ విలక్షణ నటుడు ఫహాద్ ఫాజిల్.. తాజాగా "మాలిక్" అనే మరో చిత్రానికి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో ఈ చిత్రం గురువారం రాత్రి 10 గంటల నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. 'మాలిక్' ట్రైలర్ తోనే ఫహాద్ ఫాజిల్ మరోసారి తన పెర్ఫార్మన్స్ తో మరోసారి మెస్మరైజ్ చేయబోతున్నారని అర్థం అయింది. సినిమా రిలీజ్ అయ్యాక మలయాళం నుంచి మరో మంచి మూవీ వచ్చిందని కామెంట్స్ వస్తున్నాయి. సినీ విమర్శకులు సైతం ఏ ఏడాది వచ్చిన బెస్ట్ మూవీస్ లో ఇదొకటి అని రివ్యూస్ ఇచ్చారు. 'ట్రాన్స్' 'అనుకోని అతిథి' వంటి సినిమాలలో ఫహాద్ యాక్టింగ్ కి ఫిదా అయిన తెలుగు ప్రేక్షకులు.. సబ్ టైటిల్స్ తో 'మాలిక్' సినిమా చేస్తున్నారని తెలుస్తోంది. కొన్ని దశాబ్దాలపాటు అణచివేతకు గురి అవుతున్న తన సామాజిక వర్గ ప్రజలను కాపాడుకుంటూ ఉద్యమనేతగా ఎదిగిన సులేమాన్.. ఓ పెద్ద డాన్ గా ఎలా అయ్యాడు.. ఈ క్రమంలో అతను ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారు అనే కథాంశంతో 'మాలిక్' సినిమా రూపొందింది. 'గాడ్ ఫాదర్' 'నాయకుడు' 'వన్స్ అపాన్ ఎ టైం ఇన్ అమెరికా' వంటి సినిమాల తరహాలోనే ఈ పొలిటికల్ థ్రిల్లర్ మెప్పించిందని ఆడియన్స్ చెబుతున్నారు. ప్రయోగాత్మక చిత్రాల్లో తనదైన విలక్షణ నటనతో క్రేజీ స్టార్ గా మారిపోయిన ఫహాద్.. మరోసారి 'మాలిక్' లో తన నటనతో ఆకట్టుకున్నారని తెలుస్తోంది. విభిన్నమైన షేడ్స్ – లుక్స్ లో కనిపించడమే కాకుండా.. కొన్ని చోట్ల అగ్రెసివ్ గా మరికొన్ని చోట తన మెచ్యూర్డ్ యాక్టింగ్ తో కట్టిపడేశారని అంటున్నారు. హీరోయిన్ నిమిషా సజయన్ కూడా కొన్ని సన్నివేశాల్లో ఫాహాద్ కు పోటీగా నటించిందని చెబుతున్నారు. ఫహద్ తో 'టేకాఫ్' 'సీ యూ సూన్' వంటి సినిమాలు రూపొందించిన దర్శకుడు మహేష్ నారాయణన్.. "మాలిక్" చిత్రాన్ని తెరకెక్కించారు. గ్యాంగ్ స్టర్ డ్రామాల స్ఫూర్తితో రాసుకున్న కథతో ప్రేక్షకులను మెప్పించారు మహేష్. ఈ చిత్రంలో జోజు జార్జ్ – వినయ్ ఫోర్ట్ – జలజా – దిలీష్ పోథన్ – దినేష్ ప్రభాకరన్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సుశిన్ శ్యామ్ సంగీతం సమకూర్చగా.. సను జాన్ సినిమాటోగ్రఫీ అందించారు. ఆంటో జోసెఫ్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

# 'సమ్మతమే' ఫస్ట్ లుక్ విడుదల..!

'రాజావారు రాణిగారు' సినిమాతో హీరోగా పరిచయమైన కిరణ్ అబ్బవరం.. ' కళ్యాణమండపం' అనే చిత్రాన్ని విడుదలకు సిద్ధం చేశాడు. ఇదే క్రమంలో 'సెబాస్టియన్' అనే సినిమా షూటింగ్ పూర్తి చేసిన యువ హీరో.. "సమ్మతమే" అనే మరో సినిమా షూటింగ్ లో పాల్గొంటున్నాడు. ఇందులో కిరణ్ సరసన 'కలర్ ఫోటో' ఫేమ్ చాందిని చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ కు గోపీనాథ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ పోస్టర్ కు మంచి స్పందన లభించింది. ఈ రోజు హీరో కిరణ్ అబ్బవరం పుట్టినరోజు సందర్భంగా విషెస్ అందిస్తూ మేకర్స్ "సమ్మతమే" ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ పోస్టర్ లో గ్రామీణ యువకుడి గెటప్ లో లుంగీ కట్టుకొని ఉన్న కిరణ్.. ఇంటి వరండాలో కూర్చొని అద్దంలో తన ముఖాన్ని చూసుకుంటూ మురిసిపోతున్నాడు. చాందిని చౌదరి అతన్ని ఆప్యాయంగా చూస్తూ ఉంది. ఇందులో కిరణ్ గడ్డంతో హ్యాండ్సమ్ గా కనిపిస్తుండగా.. చాందిని బ్లూ కలర్ చీరలో అందంగా కనిపిస్తుంది. 'సమ్మతమే' చిత్రానికి సతీష్ రెడ్డి మాసం సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. శేఖర్ చంద్ర సంగీతం సమకూరుస్తున్నారు. యూజీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై కె. ప్రవీణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన 80% షూటింగ్ కంప్లీట్ అయిందని మేకర్స్ వెల్లడించారు. ఇకపోతే కిరణ్ అబ్బవరం – ప్రియాంక జవాల్కర్ జంటగా నటించిన '%ూ=% కళ్యాణమండపం' సినిమా ఆగస్టు 6న థియేటర్లలో విడుదల కానుంది. శ్రీధర్ గాదె దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రమోద్ – రాజు నిర్మించారు.




# చీర పైకెత్తి కట్టుకుంటే.. అదేంది మేడమ్ అన్నారట




రీమేక్ సినిమాలకు పెద్ద సమస్య.. అన్ని విషయాల్ని ఒరిజినల్ తో పోల్చి చూస్తుంటారు. మక్కీకి మక్కీ దించినా తప్పే. అలా అని కాస్తంగా స్వేచ్ఛను తీసుకొని నేటివిటీకి తగ్గట్లు మార్పులు చేసుకున్నా కష్టమే. వంటకంలో ఏ చిన్న తేడా వచ్చినా మొత్తానికే మోసం వచ్చే పరిస్థితి. రీమేక్ లో ఇలాంటి కష్టాలు తప్పవు. అందునా.. స్టార్ హీరోలు చేసే రీమేక్ ల విషయంలో కష్టాలు మామూలుగా ఉండవన్న సంగతి తెలిసిందే. మరో నాలుగు రోజుల్లో వెంకటేశ్ నటించిన మోస్ట్ ఎవైటింగ్ మూవీ 'నారప్ప' ఓటీటీ ఫ్లాట్ ఫాం ద్వారా విడుదల కానుందన్న సంగతి తెలిసిందే. థియేటర్లు ఇప్పట్లో తెరుచుకునే అవకాశం లేకపోవటంతో.. మిగిలిన వారి అభ్యంతరాల్ని పక్కన పెట్టేసి.. సంప్రదాయ పద్ధతిలో కాకుండా కొత్త ట్రెండ్ కు తెర తీసేలా.. ఓటీటీలో విడుదలకు చిత్ర నిర్మాత ఓకే అనేశారు. దీంతో.. ఈ సినిమాకు సంబంధించిన విశేషాల మీద కొత్త ఆసక్తి వ్యక్తమవుతోంది. రోటీన్ కు భిన్నమైన ఈ సినిమాలో చాలానే విశేషాలు ఉన్నాయి. సాధారణంగా హీరోయిన్ అన్నంతనే గ్లామర్ కు పెద్ద పీట వేయటమే కాదు.. వీలైనంత అందంగా కనిపించేందుకు తెగ కసరత్తు చేస్తుంటారు. కానీ.. నారప్పలో మాత్రం అందుకు భిన్నం. పాత్ర స్వభావ రీత్యా.. ఇందులోని పాత్రలన్ని డీ గ్లామర్ గా కనిపించాలి. ఏ ఫ్రేమ్ లో అయినా కాస్తంత బ్రైట్ గా కనిపిస్తే.. వెంటనే వచ్చి ముఖాన్ని డల్ గా మార్చేసే వారంట. ఇలా సినిమాలో ముఖాలు ఏవీ ఫ్రెష్ గా కనిపించవని చెబుతోంది నటి ప్రియమణి. సాధారణంగా ఏ సినిమాలో అయినా హీరోయిన్ పాత్ర స్కిన్ టోన్ మీద ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారు. నారప్పలో మాత్రం అందుకు భిన్నంగా స్కిన్ టోన్ డార్క్ చేసేందుకు కష్టపడేవారట. దీంతో.. డల్ గా కనిపించటానికి చాలానే కష్టపడాల్సి వచ్చిందని చెప్పింది. ఈ మూవీలో ప్రియమణి పాత్ర పేరు సుందరమ్మ. పెళ్లీడుకు వచ్చిన కొడుకు ఉంటారు. సినిమాలో కథకు తగ్గట్లు.. తన చీరను బాగా పైకెత్తి కట్టుకోవాల్సి వచ్చిందని.. దీంతో తన పర్సనల్ స్టాఫ్ సైతం.. అదేంటి మేడం.. మీరు చీరను అలా పైకెత్తి కట్టుకున్నారని అడిగేవారట. తన సిబ్బంది ముంబయి వారు కావటంతో వారికి నేటివిటీ అర్థమయ్యేది కాదని.. దీంతో.. వారికి అర్థమయ్యేలా చెప్పాల్సి వచ్చేదన్నారు.

# స్టార్ కిడ్స్ తో స్టార్ డైరెక్టర్ సినిమాలు..!



క్రియేటివ్ డైరెక్టర్ గుణశేఖర్ కమర్షియల్ చిత్రాలతో పాటుగా పౌరాణిక చారిత్రక నేపథ్యంలో సినిమాలు తెరకెక్కిస్తూ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. భారీ సెట్స్ – వీఎఫెక్స్ – భారీ బడ్జెట్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ అయిన గుణశేఖర్.. అద్భుతమైన టేకింగ్ తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తాడు. స్టార్ హీరోలతో విజయవంతమైన సినిమాలు చేసిన ఈ స్టార్ డైరెక్టర్.. స్టార్ కిడ్స్ తో సినిమా చేయడంలో కూడా ప్రసిద్ధి చెందారు. 'బ్రహ్మర్షి విశ్వామిత్ర' సినిమాతో బాలనటుడిగా వెండితెరకు పరిచయమైన నందమూరి వారసుడు జూనియర్ ఎన్టీఆర్ ని లీడ్ రోల్ లో తీసుకొని 'రామాయణం' చిత్రాన్ని రూపొందించారు గుణశేఖర్. ఈ సినిమా జాతీయ చలన చిత్ర అవార్డ్ అందుకోవడమే.. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో గోల్డెన్ ఎలిఫాంట్ అవార్డు సాధించింది. ఇక అనుష్క శెట్టి – రానా దగ్గుబాటి ప్రధాన పాత్రలో తెరకెక్కించిన 'రుద్రమదేవి' చిత్రంతో హీరో శ్రీకాంత్ తనయుడు రోషన్ – కుమార్తె మేధలను యాక్టింగ్ డెబ్యూ చేయించారు. 'రుద్రమదేవి' సినిమా తర్వాత చాలా గ్యాప్ తీసుకుని "శాకుంతలం" అనే పాన్ ఇండియా మూవీ చేస్తున్న గుణశేఖర్.. ఈ చిత్రంతో అల్లు ఫ్యామిలీ నాలుగో తరాన్ని ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నారు. సోషల్ మీడియాలో తన ముద్దు ముద్దు మాటలతో అల్లరి చేష్టలతో ఆకట్టుకునే అల్లు అర్జున్ ముద్దుల కూతురు అర్హ.. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించిన అగ్ర దర్శకుడు.. అర్హ తో షూటింగ్ కూడా మొదలు పెట్టేసాడు. ఇదిలా ఉంటే గుణశేఖర్ తదుపరి ప్రాజెక్ట్ లో మరో స్టార్ కిడ్ ని ఇంట్రడ్యూస్ చేయనున్నారని టాక్ నడుస్తోంది. అది ఎవరో యంగ్ టైగర్ ఎన్టీఆర్ తనయుడు అభయ్ రామ్. దగ్గుబాటి రానా తో తలపెట్టిన 'హిరణ్యకశ్యప' సినిమాతో అభయ్ ను గుణశేఖర్ లాంచ్ చేయాలని చూస్తున్నారట. తారక్ తో 'బాల రామాయణం' సినిమా చేసిన గుణ శేఖర్.. నందమూరి మూడో తరాన్ని ఇంట్రడ్యూన్ చేసే బాధ్యత తీసుకుంటారో లేదో చూడాలంటే ఇంకొన్నాళ్లు ఆగాల్సిందే. ఇకపోతే ప్రస్తుతం గుణశేఖర్ రూపొందిస్తున్న 'శాకుంతలం' చిత్రంలో సమంత అక్కినేని ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. మలయాళ హీరో దేవ్ మోహన్ మరో కీ రోల్ ప్లే చేస్తున్నాడు. మహాభారత గాథలోని ఆదిపర్వం నందు గల శకుంతల – దుష్యంతుడి ఎపిక్ ప్రేమ కథ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి సంగీత బ్రహ్మ మణిశర్మ సంగీతం సమకూరుస్తున్నారు. దిల్ రాజు సమర్పణలో డీఆర్పీ – గుణా టీమ్ వర్క్స్ పతాకంపై గుణశేఖర్ కుమార్తె నీలిమ గుణ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు.



# రాశీఖన్నాకు మరో ఫ్యామిలీ మ్యాన్ తగిలిందా?

వెబ్ సిరీస్ లు ఇప్పుడు నయా ట్రెండ్. సరైన కంటెంట్ ఉంటే ఓటీటీ వేదికలపై ఆదరణకు కొదవేమీ లేదని ప్రూవైంది. అసలు స్టార్ పవర్ తో సంబంధం లేకుండా చాలా వెబ్ సిరీస్ లు యువతరంలో ఆదరణ దక్కించుకుంటున్నాయి. కొన్ని వెబ్ సిరీస్ లలో నటిస్తే సినిమాల్ని మించిన పారితోషికాలు అందుకుంటున్నారు. అందుకే ఇప్పుడు నవతరం నాయికల నుంచి సీరియర్ స్టార్ల వరకూ బాలీవుడ్ లో చాలా మంది వెబ్ సిరీస్ లపైనే ఎక్కువగా ఫోకస్ పెడుతున్నారు. తాజాగా రాశీఖన్నా మనసు కూడా వెబ్ సిరీస్ ల వైపు మళ్లిందిట.. ది ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ ని తెరకెక్కించిన రాజ్ అండ్ డీకే త్వరలో మరో వెబ్ సిరీస్ ని ప్రారంభిస్తున్నారు. ఇందులో షాపి ాద్ కపూర్ కీలకపాత్రలో నటిస్తున్నారు. హీరోయిన్ గా రాశీఖన్నాను ఫైనల్ చేసారు. దీంతో రాశీఖన్నా పేరు ఇప్పుడు ఇంటా బయటా మార్మోగుతోంది. ది ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ కి ఓటీటీలో మంచి రేటింగ్ వచ్చింది. సీజన్ 2 తొలి భాగాన్ని మించి బంపర్ హిట్టయ్యింది.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989